# బాధిత కుటుంబానికి అండగా విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవ దానం చేసి మృతి చెందిన పెద్దమల్లారెడ్డి వాసి మెట్టు ప్రవీణ్ కుటుంబానికి భిక్కనూరులోని విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం అండగా నిలిచింది. ప్రవీణ్ కుమార్తె ఉద్విత కి విజ్ఞాన్ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఉద్వితకు విజ్ఞాన్ పాఠశాలలో ఉచితంగా అడ్మిషన్ ఇవ్వడంతో పాటు పాఠ్యపుస్తకాలు అందించారు. విద్యకు సంబంధించిన పూర్తి బాధ్యత తావే చూసుకుంటామని ఆయన ప్రవీణ్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తన కుమార్తెకు ఉచితంగా పదవ తరగతి వరకు విద్యను అందించడానికి ముందుకు వచ్చిన పాఠశాల యాజమాన్యానికి, ఇందుకు సహకరించిన సిద్ధరామేశ్వర ట్రస్టు సభ్యులకు ప్రవీణ్ భార్య రేఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మెజీషియన్ సంతోష్, సురేష్ రెడ్డి, రవి, నరేష్, రాజేందర్ పాల్గొన్నారు.

# సైబర్ నెరవేల పట్ల అప్రమత్తంగా ఉండాలి కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్ నేరస్తులు వారి యొక్క నేర విధానాన్ని మార్చుకొని, మేము పోలీసులము, పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ చేస్తున్నాను, మీ కొడుకు లేదా మీ తమ్ముడు పలానా కేసులో అరెస్టు అయ్యి, ఇప్పుడు మా దగ్గరనే ఉన్నాడు, మీరు వెంటనే డబ్బులు తీసుకొని రావాలి, విడిపించుకుని పోవాలని చెప్పి కాల్స్ చేస్తున్నారు.. అలా మన కామారెడ్డి లో కూడా ఒకరిద్దరికీ ఫోన్లు కూడా రావడం జరిగింది. అయితే అలాంటి మోసపూరిత కాల్స్ నీ ఎట్టి పరిస్థితిలో నమ్మకూడదని, ఒకవేళ మీకు అలాంటి కాల్స్ ఏమైనా వచ్చిన ఎడల వెంటనే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని లేదా మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని తెలియచేయాలని, ఒకవేళ వారు డబ్బులు డిమాండ్ చేసినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో కూడా డబ్బులు ఇవ్వకూడదని తెలపడం జరుగుతుంది.. అంతేగాక పోలీసు వారి యొక్క మరియు ప్రముఖుల యొక్క ఫోటోలను వారి వాట్సాప్ ప్రొఫైల్స్‌లో డీపీలుగా పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్నారు కాబట్టి అట్టివారి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పోలీస్ శాఖ తరపున తెలపడం జరుగుతుంది. మీకు ఎలాంటి సైబర్ క్రైమ్ కు సంబంధించిన విషయం తెలిసిన లేదా మీరు సైబర్ క్రైమ్ కు గురి అయిన వెంటనే డయల్ 100 కి గాని లేదా 1930 నెంబర్ కి గాని ఫోన్ చేయవలసిందిగా కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు...

# ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

**- రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త విభేదాలు లేకుండా పని చేయాలి**
**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి**

తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి జులై 27 : గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంతో బిజెపి కార్యకర్తలు పోరాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రాజా గౌడ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలను మరచి బడ్జెట్ లో వాటికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. బీసీ, ఎస్సీ, రైతు డిక్లరేషన్ అంటూ ఎన్నో డిక్లరేషన్ లో పేరుతో ఎన్నికలలో ఓట్లు వేయించుకొని వారు చెప్పిన డిక్లరేషన్లకే బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారికి కూడా బీఆర్ఎస్ గతే పడుతుందన్నారు. స్థానిక సంస్థలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆ దిశగా కార్యకర్తలు సంసిద్ధత కావాలన్నారు. గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్, ఎంపీపీ, జడ్పీటిసి రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులను సిద్ధం చేసి కార్యకర్తలు అందరూ వారి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రజలలో మంచి పేరు గుర్తింపు తెచ్చుకున్న వారే ఎన్నికల్లో గెలుపొందుతారని ఇటీవల ఎంపీ ఎన్నికలలో లక్షలు రూపాయలు ఖర్చుపెట్టిన గెలిపించలేదని ప్రజల ఆదరణ ఉన్నవారికే ప్రజలు పట్టంకట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్తే పరిష్కార మార్గం చూపిస్తారన్నారు. ఈ సమావేశంలో బేగంపేట్ ఎల్కల్ గ్రామాలలో ట్రిబుల్ ఆర్ రోడ్డు భూ నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని వారి పక్షాన బిజెపి పోరాటం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే మండలంలో ఉన్న సమస్యల పై అధికార పార్టీతో పోరాటం చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలో భారత దేశాన్ని మూడవ ఆర్థిక శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్నిటిని గ్రామస్థాయి ప్రజల వరకు తీసుకెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మెదక్ జిల్లా ఇన్చార్జి మంకిడి స్వామి, ఆర్మీ సెల్ జిల్లా



అధ్యక్షులు రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు నీల స్వామి, కృష్ణ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు వెంకట గౌడ్, మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు భాగన్నగారి సుఖేందర్ రెడ్డి, రాయపోల్ గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జ్ అందిపూర్ రాజు గౌడ్ కిసాన్ మోర్చా గ్రామ అధ్యక్షులు కొంగర స్వామి దళిత మోర్చా రాయపోల్ మండల ఉపాధ్యక్షులు పుట్ట కరుణాకర్, సోషల్ మీడియా నాయకులు అరికెల బాలకృష్ణ నాయకులు వెంకట్ గౌడ్, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, సిద్దంకి ప్రభాకర్ రెడ్డి రాయపోల్ మాజీ సర్పంచ్ సింగర బోయిన స్వామి ముత్యం రెడ్డి, బీరప్ప, రాయపోల్ బూత్ అధ్యక్షులు కొంగరి శ్రీకాంత్ కార్యకర్తలు మండలంలోని ఉన్న బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం, పారిశుద్ధ్యం పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి





తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గ ప్రతినిధి జూలై 27 : నిజామాబాద్ జిల్లా మండల ఏర్గట్ల కేంద్రంలో గల రైతు వేదిక భవనంలో ఈ.జీ.ఎస్, ఐ.కె.పి. వివిధ శాఖల అధికారులతో, మండల కార్యదర్శులతో శనివారం రోజున ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ డివిజన్ డిఎల్పిఓ శివకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి, సీజనల్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా ఉండేందుకై, అన్ని శాఖల అధికారులు సమీక్షగా గ్రామాలలో పారిశుధ్య ,పరిశుభ్రత పనులు ప్రతిరోజు నిర్వర్తించాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని మండలంలో గల ఆస్పత్రి వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలకు అందుబాటులో ఉంటూ చికిత్సలు చేస్తూ, ప్రజలు గాని విద్యార్థులు గానీ, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, జ్వరాలు బారిన ప్రజలు గురి కాకుండా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇంటింటా ఈన్నో వెటర్ కార్యక్రమాలపై ఆర్మూర్ డివిజన్ డి.ఎల్పి.ఓ. శివ కృష్ణ వివిధ శాఖల అధికారులకుఅవగాహన కల్పించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని ఆర్మూర్ డివిజన్ అధికారిడి.ఎల్పి.ఓ. శివకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో. వెంకటేశ్వర్లు, ఎం పీ.ఓ.శివ చరణ్, మండల కార్యదర్శులు, మండల వైద్య ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రసన్న, సూపర్వైజర్, ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, ఏపీవో, ఏపిఎం, ఐ.కె.పి.సీ.సీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీ.ఏ.లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు.



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూలై 27. గీన్ వుడ్ పాఠశాలలో తెలంగాణ సంప్రదాయ పండుగ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సాంప్రదాయాలలో నిర్వహించే పండుగ బోనాల పండుగ అని,బోనాల పండుగ యొక్క విశిష్టత విద్యార్థుల కు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో బోనాల ఉత్సవాలను నిర్వహించామని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులు అమ్మవారు,పోతురాజుల అలంకరణలు ఆకట్టుకున్నాయి. డాన్స్ మాస్టర్ సునార్కర్.రాంబాబు విద్యార్థులను బోనాల పాటలపై నృత్య శిక్షణ ఇవ్వడం జరిగింది. నృత్యం చేస్తూ బోనాల పండుగ ప్రాముఖ్యత సాంస్కృతిక రూపంలో,విద్యార్థులు కోలాటం,బోనాలతో పాఠశాల ఆవరణలో బోనాల సాంప్రదాయాలని తెలియపరిచారు. వీరిని చైర్మన్ భరద్వాజ నాయుడు,ఏజిఎం పవన్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమోహన్,వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి,ఏవో కుద్దూస్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 27: ‌నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి ప్రక్కనే గల రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డు పక్కన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, ప్రొఫెసర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం ఆజాద్ పదవ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఏ.పీ.జే. మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండలదళిత సంక్షేమ నాయకులు మాట్లాడుతూ అను శాస్త్రీయ రంగాలలో నూతన మార్గ నిర్దేశం చేసిన మహనీయుడని వారన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారతరత్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం ఎంతోమంది విద్యార్థులను ప్రొఫెసర్లుగా, ఉన్నత స్థాయిలో శాస్త్రీయ రంగాలలో , శాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం ఘనతని వారు కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదుగుతూ ముందుకు సాగాలని కోరారు. ఈ వర్ధంతి వేడుకల్లో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లురి రాజారాం, నాయకులు జాంబవ చామార్, మామిడి రవి, రామన్నపేట బాబురావు, రవీందర్, అమర్, గంగాధర్, సామ్రాట్ అశోక్, రాము, రణధీష్, బీ.సీ. నాయకులు దశరథ్, సుంకేట్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ వరంగల్ కు గుండు సున్నా

**- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులకు గండి కొట్టిన కాంగ్రెస్ సర్కార్**

తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జులై 27భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ వరంగల్ కు నిధులు కేటాయించకుండ మరియు ఎస్సీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 36’750 కోట్ల రూపాయల నుండి 33,150 కోట్ల రూపాయలకు తగ్గించి దళితులపై వివక్ష చూపించిన రేవంత్ రెడ్డి సర్కార్ కు వ్యతిరేకంగా 45, 46 ,64 డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన తెలిపిన భారతీయ జనతా పార్టీ నాయకులు. ఈ యొక్క కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో కన్వీనర్ తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ పొనగోటి వెంకట్ రావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగవెల్లి గోపికృష్ణ, 45వ డివిజన్ అధ్యక్షులు చెన్నబోయిన శివకుమార్, 64వ డివిజన్ ల అధ్యక్షులు దువ్వ నవీన్, బీజేవైఎం జిల్లా నాయకులు తక్కలపల్లి నిఖిల్ రావు, స్థానిక నాయకులు దార ధనుంజయ్, గుర్రాల రాకేష్, మాచర్ల రంజిత్, దుప్పెల్లి అరవింద్, పసుల శ్రీకాంత్, బల్సుకురి లక్ష్మణ్, పండుగ రాజ్ కుమార్, కొడవటి అరవింద్, ఈర్ల హరీష్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# సమాచారంపై స్పందనేది.

**- సహా చట్టం దరఖాస్తు చేసి 50 రోజులు దాటినా....**
**- ఉలుకు పలుకులేని మండల విద్యాధికారి.**







తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 27 ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ అధికారుల పాలనలో పారదర్శకతను తీసుకువస్తూ ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెంచడానికి రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన చట్టమే 2005 సమాచార హక్కు చట్టం.భారత పౌరసత్వం కలిగిన భారత పౌరులు ఎవరైనా సహ చట్టం ద్వార నిర్ణిత రుసుము చెల్లించిన వారికి కావలసిన సంబంధిత సమాచారాన్ని,రికార్డులను పరిశీలించ్చవచ్చు లేదా సమాచారాన్ని పొందవచ్చు. సెక్షన్ 7(1)ప్రకారం 30 రోజుల వ్యవధిలో నిబంధనల ప్రకారం అధికారులు వారు అడిగిన సమాచారం అందించాలి. దరఖాస్తు చేసిన తరువాత అధికారులు సమాచారాన్ని ఇవ్వడానికి ఒకటి నుండి పది రోజుల వ్యవధి కూడా పట్టదు. కానీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ కు సంబంధించిన సమాచారం కోసం నవాబుపేట గ్రామానికి చెందిన అయిలపాక సాగర్ అనే వ్యక్తి గత నెల జూను 2వ తారీఖున చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల విద్యా,వనరుల కార్యాలయంలో దరఖాస్తు చేసి దాదాపు 50 రోజులు పూర్తయి 60 రోజులు కావస్తున్నా సంబంధిత మండల విద్యాధికారి సమాచారంపై స్పందించడం లేదని తెలిపారు. మండల విద్యాధికారి కార్యాలయానికి రెండు మూడు సార్లు వెళ్లినా కూడా అందుబాటు లేరని,విద్యాధికారి కార్యాలయానికి వెళ్లినా విద్యాధికారి అందుబాటులో ఉండటం లేదని,ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని,ఒక్క సారి ఫోన్ లిఫ్ట్ చేసి మీరు ఇచ్చిన దరఖాస్తు ఇంకా నా వద్దకు రాలేదు,ఆఫీస్ వెళ్ళాక చూస్తా అనే దటవేసే సమాధానం చెప్పుతున్నారని దరఖాస్తు చేసిన వ్యక్తి అన్నారు. మండల విద్యాధికారి సమాచారం ఇవ్వకుండా ఆర్టిఐ చట్టంపట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రామంచ మూల్కనూరు పూర్తిచేయాలని వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసిన యువకుడు.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 27 చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన ధర్మసమాజ్ పార్టీ మండల నాయకుడు పైస రాజ్ కుమార్ అనే యువకుడు రామంచ ముల్కనూరు రోడ్డు పూర్తి కాకపోవడంతో నిరసనగా రోడ్డుపైన వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. రాజకుమార్ మాట్లాడుతూ కొన్ని ఏళ్ళ నుండి రామంచ ముల్కనూరు రోడ్డు పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కరీంనగర్ జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి నిత్యం గ్రామం నుండి అనేకమంది ప్రయాణిస్తుంటారని గుంతల మయమైన రోడ్డు ద్వారా ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు కూడా గురై నష్టపోయారని గుర్తు చేశాడు.

ప్రస్తుత వర్షాకాలం ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి [redacted]

# కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ గా కూరాకుల సుభాష్

తెలంగాణ కెరటం, జనగామ ప్రతినిధి, జూలై27: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జనగామ జిల్లా కోఆర్డినేటర్ గా కూరాకుల సుభాష్ ను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సునావత్ సుమన్ నాయక్ తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. జనగామ జిల్లా ఎస్టి సెల్ కోఆర్డినేటర్ గా కూరాకుల సుభాష్ మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలు అభివృద్ధి కోసం కార్యకర్తలు ఏదైనా సమస్య ఉంటే పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు రాబోయే ఎన్నికల్లో అందరూ కలుపుకొని ముందు పోయి పార్టీ అభివృద్ధికి సేవ చేస్తారని తెలిపారు. నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు అన్నారు

# బావిలో పడ్డ గొర్రె పిల్లను రక్షించబోయి గొర్రెలకాపరి మృతి...

**- మృతదేహాన్ని బయటకు తీసిన గజ ఈతగాళ్లు..**

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 27 బావిలో పడ్డ గొర్రె పిల్లను రక్షించేందుకు ప్రయత్నించిన గొర్రెల కాపరి అదే బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రేకొండ గ్రామానికి చెందిన మొగిలి బొందయ్యయాదవ్(75),సంగెం కనకయ్య అనే ఇద్దరు గొర్రెల కాపరులు తమ గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే వృత్తిలో భాగంగా శుక్రవారం మూడున్నర గంటల సమయంలో బొడ్డు శంకర్ వ్యవసాయ పొలం వద్ద గొర్రెలను కాస్తుండగా ఓ గొర్రె పిల్ల బావిలో పడింది. బావిలోకి దిగి గొర్రెను రక్షించబోయిన బొందయ్య యాదవ్ అందులో పడిపోయినట్లు తోటి గొర్రెల కాపరి వివరించారు. 16గజాల బావి నిండా నీళ్లు ఉండడంతో మృతదేహాన్ని బయటకి తీసేందుకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న చిగురు మామిడి పోలీసులు బావి వద్దకు వెళ్లి గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాన్ని బయటకు [redacted] లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు

# మెదక్ లో కుక్కల బెడద ను నివారించుటకు ట్యూబెక్టమి ఆపరేషన్.

**– నవోదయ వెట్ సొసైటీ వారికి అప్పగింత.**

**– మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 4 హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నందు కుక్కల బెడదను నివారించుటకు వాటికి ట్యూబెక్టమి ఆపరేషన్ చేయుట కొరకు నవోదయ వెట్ సొసైటీ వారికి శనివారం వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెదక్ పట్టణంలో చిన్న పిల్లలు మరియు పెద్దలపై కుక్కలు దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయని అందువలన మెదక్ పట్టణ ప్రజల ఫిర్యాదు మేరకు 32 వార్డుల కౌన్సిలర్ల ఫిర్యాదు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల అనుసారంగా సిడిఎంఏ, స్థానిక శాసన సభ్యుడు మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా చైర్మన్ తొడుపునూరి చంద్ర పాల్ తెలియజేశారు. ఇందులో భాగంగా వారంలేదా పది రోజులలో కుక్కలపై తగు రీతిలో చర్యలు తీసుకొని వాటికి ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేస్తూ కుక్కల జనాభాను మరియు ప్రజలపై వాటి యొక్క దాడిని నియంత్రించడానికి త్వరగా చర్యలు చేపట్టాలని నవోదయ వెట్ సొసైటీ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది శివ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళ అభివృద్ధి తోనే దేశ పురోగతి సాధిస్తుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం సింగారం చౌరస్తాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో నిర్వహించిన జిల్లా మహిళా సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కు మహిళా సమాఖ్య సభ్యులు పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జ్యోతిని వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశంలో ముందుగా మహిళా సమాఖ్యకు సంబంధించిన పరిచయ కార్యక్రమం జరిగింది. తర్వాత సమావేశంలోని ఎజెండా అంశాలైన సమాఖ్య పనితీరు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి తదితర వాటి గురించి సమాఖ్య కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. సమాఖ్య తరపున చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ........ మహిళల అభివృద్ధి తోనే దేశం పురోగతి వైపు ప్రయాణిస్తుందని,మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందెలెగా నూతన టెక్నాలజీ తో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వారికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సంఘాల నెలవారి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని చర్చలు అర్థవంతంగా జరగాలని అన్నీ అంశాలను ప్రతి సభ్యురాలికి చెరవేయవలేనని ఆదేశించారు. మహిళ ఎంటర్ ప్రైజెస్ సంబందించి మహిళలు ఏ విధంగా వ్యాపారాలు నిర్వహిస్తునారని లబ్ధిదారుల నుంచి వివరాలను తెలుసుకొని వారిని సభ ముఖంగా అభినందించి మిగత వారికి మార్గదర్శకం కావలెనని సూచించారు. అదే విదంగా సిబ్బంది ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలకంటే ఎక్కువగా ప్రయత్నం చేసి మహిళలకు ఇతోదికంగా తోడ్పాటు అందించాలని ఆదేశించారు. మహిళా శక్తి కి సంబంధించి అన్ని కార్యక్రమాలను కూడా సమగ్రమైన సమాచారాన్ని గ్రామీణ స్థాయి వరకు సమాచారం ఇచ్చి ఎంసిపి లు తయారు చేసుకొని పారదర్శకంగా అమలు జరిగేలా సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాలలో మహిళా శక్తి కాంటీన్ ను ఏర్పాటు చేశారని, ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సమాఖ్య సభ్యులకు సూచించారు. గ్రామాల వారిగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేసిన నిర్మాణ పనుల గురించి కలెక్టర్ మహిళా సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్త యూనిట్ల గురించి మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని సీసీలను కలెక్టర్ ఆదేశించారు. స్కూల్ పనులు కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చూసుకోవాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించాలని చెప్పారు. కమిటీ ద్వారా హైజినిక్, వాష్ పనులపై ఏం మెసేజ్ ఇచ్చారని తెలిపారు. క్యాంటీన్లు ఏ గ్రూపు వారు చేస్తారని అడిగారు. క్యాంటీన్ల నిర్వహణ ఇతర అంశాలపై హైదరాబాదులో శిక్షణ ఇస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మండల మహిళతో కలెక్టర్ మాట్లాడుతూ పచ్చళ్ళ వ్యాపారంలో ఎంత లాభం వచ్చిందని అడిగారు. దానికి మహిళా సమాధానం ఇస్తూ పచ్చళ్ళ వ్యాపారంతో తాను ఆర్థికంగా నిలదొక్కుకున్నానని తెలిపారు. దీంతో కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. మీ సేవ సెంటర్ కావాలని మక్తల్ సమాఖ్య మహిళ కోరారు. రూ. 262 కోట్ల సంవత్సరం టార్గెట్ కాగా కొన్నిచోట్ల ఎన్పీఏ ఉంది అన్నారు. బ్యాంకు లింకేజీ 21 శాతం ఉండట%శీ%పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ దానిని 50% వరకు పెంచాలన్నారు. ఫామ్ యూనిట్స్, క్యాటిల్ ఫీల్డ్, ఎంటర్ప్రైజెస్ తదితర అంశాలపై చర్చించారు. 11 క్యాంటీన్ల ఏర్పాటుకు లోకల్ ఐడెంటిఫికేషన్ చేయాలన్నారు. ఆగస్టు 15 వరకు టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎదురుగానే నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ పూర్తయితే కలెక్టరేట్ లో మహిళా శక్తి క్యాంటిన్ ను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, చక్కటి వంటలు చేసే మహిళా సభ్యులు మన కలెక్టరేట్ లో క్యాంటీన్ ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. గ్రూపు వారు స్కూల్ మానిటర్ తో పాటు బస్సులు, పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కూడా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమానరుల డి ఆర్ డి ఓ రాజేశ్వరి, అడిషనల్ డి. ఆర్. డి. ఓ.అంజయ్య, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లాలోని అన్ని మండలాల మహిళ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మా నగర్ యుపిఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 27 లికామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మ నగర్ గ్రామంలోని యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నాడు ఆషాఢ మాసం బోనాల పండుగను ఘనంగా ఉపాధ్యాయులు విద్యార్థులు నిర్వహించారు. ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా అమ్మవారు తల్లి గారి ఇంటికి వస్తుందన్నది పురాతన సంప్రదాయ ఆచారం కావున, ఆషాఢ మాసంలో అమ్మవారికి గ్రామ దేవతలకు పాఠశాల విద్యార్థులచే బోనాల పండుగ నిర్వహించి పండుగ వాతావరణం కలగజేస్తూ బోనాల పండుగ ప్రత్యేకతను వివరించారు. అనంతరం మగ పిల్లలు పోతరాజుల వేషధారణతో , ఆడపిల్లలు కుండలకు సున్నం, పసుపు కుంకుమలతో అలంకరణ చేసి గ్రామాలలో సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్తేజపరిచే పాటల మీద నృత్యాలు చేస్తూ బోనం కుండలను తల పైన పెట్టుకొని ఊరేగింపుగా పాఠశాలలోని ఆవరణలో బయలుదేరి గ్రామదేవతలను ప్రత్యేక వేదిక పైన ఏర్పాటు చేసి పూజించారు. తల్లిదండ్రులు , గ్రామస్తులు పాఠశాలకు విచ్చేసి సంబరాలు తిలికించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సి. నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజ, నవనీత,విజయలక్ష్మి,భవ్య విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూలై 30న గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ ను జయప్రదం చెయ్యండి




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27: గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపు,బీబీపేట్ మండలం లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు ఈ నెల 30వ తేదిన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమనికి జిల్లా లో గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపు నీచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 18వేలు ఇవ్వాలని కార్మికులందరికి 10లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ వేతనాలు చెల్లిస్తూ ప్రతి నేల 2వ తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజయ్య, మల్లేష్, రాజు, ప్రభాకర్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27: కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియలు పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలు, ఇంకా చేవట్టాల్సిన వనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి పట్టణంలో వార్డుల వారీగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లీనింగ్ గురించి జిల్లా కలెక్టర్ కు చైర్మన్ వివరించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో జోన్ 1, జోన్ 2 గా మాస్ క్లీనింగ్ వనులు చేపడుతున్నమన్నారు. గత ఆరు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న మురికి కాలువలను శుభ్రం చేయాలనీ కోరగా వెంటనే స్పందించినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారుల సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు, పారిశుద్ధ నిర్వాహనకు అత్యంత ప్రాధాన్యతిస్తున్నామని చైర్మన్ కలెక్టర్ కు వివరించారు. సిజనల్ వ్యాధుల దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్స

# సుతారి పల్లెకు రాష్ట్రజోనల్ మలేరియా అధికారి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామం లో వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న గ్రామం లో ప్రతి ఒక్కరి రక్త నమూనాలు సేకరించి టెస్ట్ చేయగా డెంగ్యూ పాజిటివ్ గా ఒకరికి థైరాయిడ్ పాజిటివ్గా ఒకరికి వైరల్ ఫీవర్ గా గ్రామంలో మిగతా వారికి పాజిటివ్ రాగా, వైరల్ ఆర్థరైటిస్ గా అందరికీ రాగా వారి అందరికీ మందులు ఇవ్వగా ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర మలేరియా జోనల్ అధికారి సునీల్ కుమార్ సందర్శించారు,జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మలేరియా అధికారి డాక్టర్ నాగయ్య,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిప్రియ, అసిస్టెంట్ మెడికల్ అధికారి, హెచ్ ఈ ఓ, పీహెచ్సీ ప్రగతి ధర్మారం స్టాఫ్ అందరూ కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ అందరికీ పరిశుభ్రమైన ఆహారం తీసుకోమని,శుభ్రమైన నీటిని వాడాలని,ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉండాలని నీళ్లు నిలువ ఉండరాదని వాళ్లు డ్రై డే గా ఒక్కరోజు వారంలో పరిగణించాలని. గ్రామంలో వారందరికీ సూచించారు,నీరు నిల్వ ఉండే చోటు దోమలకు మంచి కుటీరం అవుతుందని పాడైన కొబ్బరి చిప్పలు,టైర్లు లేకుండా మనం వాడుకునే కుండీలు తదితర వస్తువులను శుభ్రంగా ఉంచుకోవాలని వారు గ్రామస్తులకు సూచించారు.

# బెజ్జంకి మండలాన్ని తక్షణమే కరీంనగర్ జిల్లాలో కలపాలి

**– బెజ్జంకి మాజీ సర్పంచ్ లు ద్యావనపల్లి మంజుల–శ్రీనివాస్**



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 27 : బెజ్జంకి మండలాన్ని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక ముందే కరీంనగర్ జిల్లాలో కలపాలని బెజ్జంకి మాజీ సర్పంచ్ లు ద్యావనపల్లి మంజుల–శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభీష్టానికి విరుద్ధంగా బెజ్జంకి మండలాన్ని సిద్దిపేట లో కలిపారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కరీంనగర్ జిల్లాలో కలుపుతామని స్పష్టమైన హామీ ఇచ్చిన నేపథ్యంలో మండలాన్ని తక్షణమే కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు మంత్రులను, ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందజేస్తామని మంజుల–శ్రీనివాస్ లు అన్నారు.

# జూలై 30న గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ ను జయప్రదం చెయ్యండి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27: గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపు,బీబీపేట్ మండలం లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు ఈ నెల 30వ తేదిన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమనికి జిల్లా లో గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపు నీచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 18వేలు ఇవ్వాలని కార్మికులందరికి 10లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ వేతనాలు చెల్లిస్తూ ప్రతి నేల 2వ తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజయ్య, మల్లేష్, రాజు, ప్రభాకర్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే ట్రాక్టర్లు సీజ్ చేస్తాం ఎస్ ఐ ఉమసాగర్



తెలంగాణ కెరటం జులై 27 దర్మపురి నియెజక వర్గ ప్రథినిది కోట్లాది రూపాయల ప్రజాధనంతో ప్రజల సౌకర్యార్థం గ్రామాల మధ్య వేసిన బిటి రోడ్ల పైన కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా కేజ్ వీల్స్ తో నడపడం వల్ల వర్షాకాలంలో వర్షపు నీటికి గుంతలుగా ఏర్పడి రోడ్లు అద్వానంగా తయారై రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎస్ ఐ ఉమసాగర్ అన్నారు శనివారం ఓ ప్రకటనలో ఎస్ ఐ ఉమసాగర్ మాట్లాడుతు రోడ్లపై కేజ్ వీల్స్ తో ట్రాక్టర్లు కనబడితే ఇకపై వాటిపై కేసు నమోదు చేసి సీజ్ చేస్తాం. కాబట్టి కేజ్ వీల్స్ ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు వారు రోడ్డుపై వచ్చేటప్పుడు వారి కేజ్ వీల్స్ కి పట్టీలు అమర్చుకొని రోడ్డుపై వెళ్లవలసిందిగా సూచించారు కాదని రోడ్ల పై కేజ్ వీల్స్ తో తిరుగుతె చట్టరీత్య కేసునమ్షెదు జరిపి ట్రాక్టర్ లను సీజ్ చేస్తామని హెచ్చరించారు

# సుతారి పల్లెకు రాష్ట్రజోనల్ మలేరియా అధికారి.

**పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామం లో వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న గ్రామం లో ప్రతి ఒక్కరి రక్త నమూనాలు సేకరించి టెస్ట్ చేయగా డెంగ్యూ పాజిటివ్ గా ఒకరికి థైరాయిడ్ పాజిటివ్గా ఒకరికి వైరల్ ఫీవర్ గా గ్రామంలో మిగతా వారికి పాజిటివ్ రాగా, వైరల్ ఆర్థరైటిస్ గా అందరికీ రాగా వారి అందరికీ మందులు ఇవ్వగా ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర మలేరియా జోనల్ అధికారి సునీల్ కుమార్ సందర్శించారు,జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మలేరియా అధికారి డాక్టర్ నాగయ్య,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిప్రియ, అసిస్టెంట్ మెడికల్ అధికారి, హెచ్ ఈ ఓ, పీహెచ్సీ ప్రగతి ధర్మారం స్టాఫ్ అందరూ కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ అందరికీ పరిశుభ్రమైన ఆహారం తీసుకోమని,శుభ్రమైన నీటిని వాడాలని,ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉండాలని నీళ్లు నిలువ ఉండరాదని వాళ్లు డ్రై డే గా ఒక్కరోజు వారంలో పరిగణించాలని.గ్రామంలో వారందరికీ సూచించారు,నీరు నిల్వ ఉండే చోటు దోమలకు మంచి కుటీరం అవుతుందని పాడైన కొబ్బరి చిప్పలు,టైర్లు లేకుండా మనం వాడుకునే కుండీలు తదితర వస్తువులను శుభ్రంగా ఉంచుకోవాలని వారు గ్రామస్తులకు సూచించారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే భవన్లో

**బడ్జెట్ విందు'ను ఏర్పాటు డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క**





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27: 2024–25 ఆర్థిక సంవత్సరానికి శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో సంప్రదాయకంగా మహాత్మా జ్యోతిరావు పూలే భవన్‌లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క 'బడ్జెట్ విందు'ను ఏర్పాటు చేశారు ఈ విందులో పాల్గొన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు పాల్గొన్నారు...

# అక్కడ భార్యలు భర్తలకు పాకెట్ మనీ ఇస్తారు!

సాధారణంగా కుటుంబ ఖర్చులన్నీ భర్తే చూసుకుంటాడు. కానీ జపాన్‌లో ఈ పరిస్థితి తారుమారైంది. దాదాపు 74% మంది మహిళలు తమ భర్తలకు పాకెట్ మనీ ఇస్తున్నారు. నెల జీతం రాగానే భర్తలు భార్యల చేతిలో పెడతారు.

ఇంటి ఖర్చులు, పొదుపు, ఇతర ఖర్చులు మినహా మిగిలిన డబ్బు భర్తలకు ఇస్తారు. ఈ సంప్రదాయాన్ని కోజుకై అంటారు. భర్తలు చేసే అదనపు ఖర్చులను నియంత్రించాలనే ఉద్దేశ్యంతో ఈ సంప్రదాయం పుట్టింది.

# భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

తెలంగాణ కెరటం వికారాబాద్ మర్పల్లి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది మర్పల్లి మండల అధ్యక్షుడు రమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు లలిత అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,జిల్లా మహిళ కార్యదర్శి మహేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్లలక్ష్మయ్య,రాజేష్ మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి శ్రీకాంత్ లక్కీ రామ్ నాయక్ బిజెపి అధ్యక్షుడు మధుకర్ ఎస్సీ మోర్చా గణేష్ ఓబిసి మోర్చా సుభాష్ మహిళా మోర్చా అన్నపూర్ణ కిసాన్ మోర్చా శ్రీనివాస్ రెడ్డి యాదవ్ రెడ్డి శాంత కుమార్ రఘుపతి గణపురం రాము జగన్నాథంమైపాల్ రెడ్డి నరేష్ వీరేశం ఆంజనేయులు నాగరాజు నగేష్ శేఖర్ భూత అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఇట్టి సందర్భంగా రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉన్న సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాడని ఇందులో భాగంగా రోడ్లు రైతుల సమస్యలు రుణమాఫీ కాని వారి కొరకు రేషన్ కార్డ్ పింఛన్ల కొరకు ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు అదేవిధంగా రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో ప్రతి గ్రామంలో సర్పంచ్ పోటీలో పాల్గొని గెలవాలని కొనియాడారు...

## మెట్పల్లి మండలంలోని, పెద్దాపూర్ గురుకుల పాఠశాలను పరిశీలించిన విద్యాసాగర్ రావు.......



తెలంగాణా కెరటం : మెట్పల్లి ప్రతినిధి, జులై 27ుట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలను జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరిశీలించారు శుక్రవారం పాఠశాలలో జరిగిన ఘటనపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దృష్టి తీసుకురావాలని, ఎమ్మెల్యే ఎప్పుడు అందుబాటులో ఉంటారని విద్యార్థులకు విద్యాసాగర్ రావు తెలిపారు..

కల్వకుంట్ల విద్యాసాగర్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్ ,మారుసాయి రెడ్డి , కోరేపు రవి తదితరులున్నారు..

## తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ను సద్వినియోగం చేసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ప్లాగిషిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ప్లాగిషిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్.ఇందుకు గాను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత జిల్లా అధికారులకు మండల అధికారులకు అందరికి ఇంటింటా ఆవిష్కరణ పై అవగాహన కల్పించి వారి ద్వార ప్రజలకు అవగాహన కలిగించాలి అని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది.అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో నివసిస్తున్న వారిని,వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను సమర్పించమని ప్రోత్సహిస్తున్నాము. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికి ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుంది.ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా,అనుకూలంగా ఉండేలా రూపొందించబడింది. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 ఈ నంబరుకు పంపించవచ్చు.దయచేసి దరఖాస్తులో ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోండి: పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు.మీ వివరాలు పంపించేందుకు ఆఖరి తేది ఆగస్టు 3, 2024. అని తెలిపారు.

## ధర్మాజీపేట సాయిబాబా ఆలయం నుంచి

### చౌదరిపల్లి వెళ్లే రోడ్డు బాగు చేయాలి



దుబ్బాక:జూలై27,(తెలంగాణ కెరటం)సిద్ధిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలో ని ధర్మాజీపేట సాయిబాబా ఆలయం నుంచి చౌదరిపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డు గుంతల మయం కావడంతో ఆ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బాగు చేసేందుకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవ చూపాలని సోషల్ మీడియా కన్వీనర్ కర్ణంపల్లి రమేశ్ గౌడ్ కోరారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 27 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు పెద్దపీట వేస్తూ 72689 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం హర్షణీయమని పిట్లం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం కృష్ణారెడ్డి. అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కెరటం ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అలంబనగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ అని అన్నారు. రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఇదే అత్యధిక బడ్జెట్ అని గడిచిన పదేళ్లలో వ్యవసాయ రంగానికి ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. వ్యవసాయ రంగంలో ప్రధాన పథక%శీ% రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, పంటలకు బోనస్, భూమి లేని రైతులకు ఆర్థిక సాయం, వంటి పథకాలు అమలుకు పూర్తిస్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించడం వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది అనడానికి నిదర్శనం అని అన్నారు. వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి రైతాంగం పక్షాన ధన్యవాదములు తెలిపారు.

## ఆర్యభట్ట జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీ కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27 కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి లక్ష్మీదేవి గార్డెన్లో జరిగిన శ్రీ ఆర్యభట్ట జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీకి అతిథులుగా విచ్చేసిన గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, యువత చెడుతోవా పట్టకూడదు పై చదువులు చదివి మంచి స్థానంలో ఉండాలని అలాగే మన కామారెడ్డి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, శ్రీ ఆర్యభట్ట గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ గురువేందర్ రెడ్డి, ఇతర కాలేజీలో ప్రిన్సిపల్, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు...

## స్వచ్ఛందంగా,సామాజిక బాధ్యతతో తగాదాల పరిష్కారానికి కృషి

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ వెల్లడి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27: స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతతో సంస్థల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు 2023లో తీసుకొచ్చిన మీడియేషన్ యాక్ట్ ద్వారా సామాజిక స్పృహ సేవా భావం కలిగిన కొందరిని కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటీర్లుగా ఎంపిక చేసామన్నారు. చిన్న చిన్న తగాదాలతో పోలీస్ స్టేషన్ లు , కోర్టుల వరకు వెళ్లి సమయం, ధనం వృధా చేసుకుంటున్నారని ఇరు వర్గాల సముదాయించి సమస్యను పరిష్కరిస్తే న్యాయంతో పాటు స్నేహపూర్వకంగా సమాజం నిర్మితమవుతుందని అన్నారు. కేరళ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇలాంటి మీడియేషన్ సెంటర్ ల ద్వారా ఐదువేలకు పైగా కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు.హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణలో ఒక సామాజిక కార్యకర్తల మరియు పెద్దమనుషుల సమక్షంలో తగాదాలను పరిష్కరించడానికి కమ్యూనిటీ మెడియేషన్ వాలంటరీలు పని చేయాలన్నారు. చిన్న సమస్యల వల్ల ఏండ్ల తరబడి క్యా పెంచుకుంటున్నారని కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు జీవితం కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బులను వృధా చేసుకుంటున్నారని తెలిపారు. ఎలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని కమ్యూనిటీ వాలంటీర్ల కు గొప్ప బాధ్యతను సక్రమంగా ఎలాంటి లాభేక్ష లేకుండా సామాజిక బాధ్యతతో కుటుంబ, వ్యక్తిగత, భూ వైవాహిక తగాదాలను పరిష్కరించాలని సూచించారు తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల నియామకం జరిగిందని వీరికి రెండు రోజులు శిక్షణ అనంతరం గ్రామాల్లో పనిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాలలో కొందరు ప్రజలు కోర్టు కేసుల వరకు వెళ్తున్నారు. పరిష్కరించుకునే సమస్యల సైతం పంతాలకు పోయి పోలీస్ కేసులు వరకు వెళ్తున్నారు. ఏళ్ల క్రితం గ్రామాల్లో పెద్ద మనుషులే ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించేవారు. ఇప్పటినుండి సమస్యలను పరిష్కరించి కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల రాష్ట్రంలో ఆదర్శవంతంగా పనిచేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా సమస్యలను పరిష్కరించడం వల్ల సమాజంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని ఇందుకోసం వాలంటరీల కృషి చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మంచి పేరు, రాజకీయ ప్రమేయం లేని, ఇలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని గుర్తించి కమ్యూనిటీ వాలంటరీగా ఎంపిక చేశామని సామాజిక బాధ్యతతో చిన్నచిన్న తగాదాలను పరిష్కరించాలని, ఎలాంటి ప్రభావములకు గురి కావద్దని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబెర్ సెక్రటరీ పంచాక్షరీ, కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డా.సిహెచ్.వి, ఆర్, ఆర్, వరప్రసాద్ , అడిషనల్ జిల్లా న్యాయ మూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ , సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ టి. నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ వి. చంద్రసేన్ రెడ్డి మరియు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత


CHIEF MINISTER'S OFFICE

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 27 కామారెడ్డి పట్టణంలోని 38వార్డు శ్రీరామ్ నగర్. కాలనీకి చెందిన పగడాల శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు పడడం వలన తలలో రక్తం గడ్డ కట్టడం వలన ఆసుపత్రి పాలయ్యాడు. దీంతో శస్త్ర చికిత్స కోసం అతడి కుటుంబీకులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కలువగా సీఎంఆర్ఎఫ్ కింద ఎల్వోసీ మంజూరు చేయించారు. ఈమేరకు శనివారం రూ. 2. 5లక్షల ఎల్వోసీని హైదరాబాద్లోని తన నివాసంలో బాధిత కుటుంబీకులకు షబ్బీర్ అలీ ఎల్ ఓ సి అందజేశారు. వార్డు కౌన్సిలర్ పద్మశాలి పట్టణ సంఘం అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## ఫిట్స్ రావడంతో వ్యక్తి మృతి కేసు నమోదు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 27 కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అజాం (45) ఫిట్స్ రావడంతో చికిత్స పొందుతూ శనివారం నాడు మృతి చెందారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మృతుడు అదే గ్రామానికి చెందిన హనుమాన్లు అనే వ్యక్తి కి చెందిన పొలం వద్దకు కరెంటు పని ఉండడంతో హనుమాన్లు పొలం వద్దకు మృతుడు వెళ్లాడు.

కరెంటు పని పూర్తయిన తర్వాత మృతుడు ఇంటికి తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో ఫిట్స్ రావడంతో మహేష్ అనే వ్యక్తి గమనించి మృతుని సోదరుడు షరీఫ్ కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతిని అన్న షరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య ఒక కుమారుడు ఉన్నారని ఎస్సై తెలిపారు.

## గండీడ్ మండల కేంద్రంలో కార్గిల్ విజయోత్సవ దినోత్సవం జరుపుకోవడం జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద 1999 ఫిబ్రవరిలో భారత్ పాకి సందేశాల మధ్య ఒప్పందం కుదిరింది కానీ కాశ్మీర్ ని ఆక్రమించుకోవాలన్న కుట్రతో పాకిస్తాన్ సైన్యం ఆపరేషన్ మదర్ అనే పేరుతో భారత సరిహద్దుల్లోకి ఉగ్రవాదులు పంపించింది అప్పటి భారత ప్రభుత్వం యుద్ధం చేయకుండా ఉండేందుకు ప్రయత్నించింది అయినా పాకిస్తాన్ నిర్ణయం మార్చుకోకపోవడంతో యుద్ధానికి వెళ్ళాక తప్పలేదు 1999 మే 3న కార్గిల్ జిల్లాలోని నియంత్రణ నియంత్రణ రేఖ వెంబడి భారత్ పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం ప్రారంభం అయ్యింది. దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ పేరును పెట్టుకుంది అంతటి చలిలో మంచు పర్వతాల్లో 60 రోజులు పాటు జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు 527 మంది భారత సైనికులు అమరులు అయ్యారు చివరికి జూలై 26న భారత భూభాగంలోకి వచ్చిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించింది. అందువల్ల ప్రతి సంవత్సరం జులై 26 కార్గిల్ దినోత్సవం జరుపుకుంటున్నాము. కార్యక్రమంలో ఉమ్మడి గండేడ్ మండలం పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ గిరమోని లక్ష్మీ

## రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 27): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్త, మిస్సైల్ మెన్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ప్రతి ఒక్కరు మంచి ఉన్నత చదువులు చదివి ఏపీజే అబ్దుల్ కలాం ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి శాస్త్రవేత్తలు ,కలెక్టర్లు ఇంజనీర్లు అబ్దుల్ కలాం కలలుగన్న దేశం కోసం భాగస్వాములు కావాలని కోరారు.

ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఖాజా మియా, శ్రీనివాసచారి, అఖిల్, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి 27: కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఎంపిక చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా లింగంపల్లి శ్రీనివాస్,కాయిత శ్రీనాథ్,ప్రధాన కార్యదర్శులుగా సనాది భాస్కర్, బుడిగే బిక్షపతి,కార్యదర్శులుగా జంగాని రవి,రమేష్, కనకయ్య, ప్రవీణ్,మల్లేశం, విజేందరరెడ్డి, వెంకటేష్ లు ఎంపికయ్యారు.

# ఒకలే పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 27: పట్టణ కేంద్రంలోని ఒకలే ఇంటర్నేషనల్ పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టి పడేలా శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఈ సందర్భంగా అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు వై వి రావు, యాదగిరి లు మాట్లాడుతూ.. విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయాలు తెలిసే విధంగా ఈ బోనాల పండుగను పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు మండలాల నిరుద్యోగులకు స్థానికతను వర్తింపజేయాలి

**- బీజేవైఎం మండల అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్**



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 27 : రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి, కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలను, సిద్దిపేట జిల్లాలో చేర్చడంతో ఉద్యోగాల నోటిఫికేషన్ లో అన్యాయం జరుగుతుందని బీజేవైఎం మండల అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ఇటీవల మార్చి 01, 2024 రోజున సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జారీచేసిన 327 పోస్టుల నోటిఫికేషన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు మండలాల నిరుద్యోగులు స్థానికతను కోల్పోయారని, సింగరేణి కాలరీస్ లిమిటెడ్ ఇచ్చిన నోటిఫికేషన్లో స్థానికంగా ఉన్న జిల్లాలకు మాత్రమే 95% స్థానికతను వర్తింపజేసి ఉద్యోగం కల్పిస్తారు. ఇదే విషయాన్ని నోటిఫికేషన్ వచ్చిన తర్వాత 15 రోజుల వ్యవధిలోపే ఈ నాలుగు మండలాల నిరుద్యోగులు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవించుకోగా వారు ఉప ముఖ్యమంత్రికి తెలియజేసిన ఫలితం లేదని, ప్రభుత్వం ఇప్పటికి కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ఈ ప్రాంత నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఈ మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామన్న హామీని విస్మరించిన ముఖ్యమంత్రి, కేవలం స్థానికత జాబితాలోనైనా చేర్చితే నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని, ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గార్లు చొరవ తీసుకొని ఈ నాలుగు మండలాల నిరుద్యోగులకు స్థానికత వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి

**- విద్యా భరోసా పథకాన్ని అమలు చేయాలి**
**- భారస చేర్యాల పట్టణ యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 27: బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, తక్షణమే విద్యా భరోసా పథకాన్ని అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి చేర్యాల పట్టణ యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ...బడ్జెట్లో విద్యారంగానికి కేవలం రూ. 21,292కోట్లు (7.31శాతం) కేటాయించారని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు కేవలం 7 శాతం మాత్రమే కేటాయించడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను విస్మరిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని, ఆరు గ్యారెంటీ పథకంలో భాగంగా విద్యా భరోసా పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల రుణ సహాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మర్చారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ.8 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలన్ని నెరవేర్చడంతో పాటు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కోరుట్ల బీజేవైయం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,27 : భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయి చందు మాట్లాడుతూ 1999 సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి ప్రతి సంవత్సరం జూలై 26,వ తేదీన భారతదేశం కార్గిల్ విజయ్ దివన్ జరుపుకుంటుందని తెలిపారు. ఈ సంవత్సరం జరుపుకునే కార్గిల్ దివస్ – 2024 చాలా ప్రత్యేకమైనదని, ఎందుకంటే ఈ ఏడాది జరుపుకునే విజయ్ దివన్ 25,వ వార్షికోత్సవాన్ని సూచిస్తుందని తెలిపారు. మన జాతి గౌరవం కోసం పోరాడిన వీరులకు నివాళులు అర్పిస్తూ, వారిని స్మరించుకోవడం ప్రతీ భారతీయుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్, పీసరి నరసయ్య, కౌన్సిలర్ మాడవేణి నరేష్, ఉరుమడ్ల చరణ్, సుధవెని మహేష్, సోరుపాక రమేష్, పోతుగంటి శ్రీనివాస్, చెటుపెల్లి సాగర్, సాడిగా మహేష్, ఎల్లాల నారాయణరెడ్డి, నగేష్, ఆకుల రంజిత్, గిన్నెల అశోక్, ఓం ప్రకాష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శులు మరి పెల్లి నవీన్, గుండేటి సాయి, గోనెల రాజశేఖర్, ఉపాధ్యక్షులు యడమలపల్లి సాయి, బెక్కం ప్రశాంత్, దమ్మ సంతోష్, ప్రశాంత్, కమటం రమణ, పాతర్ల మణిదీప్, బండి రంజిత్, అశోక్, అజయ్, రాహుల్, మహాదేవ్, సన్నీ, లవన్, బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుషాదిక్య భావజాలాన్ని వ్యతిరేకిద్దాం!

**- స్త్రీ పురుష సమానత్వానికై పోరాడుదాం!!**
**- పగతిల మహిళా సంఘం వికారాబాద్ జిల్లా 2 వ మహాసభలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నం రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సీ**

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 27 వికారాబాద్ జిల్లా పిఓడబ్ల్యూ రెండవ మహాసభ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏ ప్రభావతి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా %ూాఔ% రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సీ, జిల్లా కార్యదర్శి వై గీతా మాట్లాడుతూ స్త్రీలను పితృస్వామిక ఆధిపత్యం అణచి వేస్తూనే ఉంది. దురాచారాలకు, గృహ హింసకు గురి చేస్తూనే ఉంది. సామాజిక, మత, ఆచార సాంప్రదాయాల కట్టుబాట్ల పేరుతో స్త్రీల ఆత్మగౌరవం దెబ్బతీయబడుతూనే ఉంది. దీనికి వ్యతిరేకంగా మహిళా ఉద్యమాలు నిరంతరం గొంతు ఎత్తుతున్నాయి. అన్ని రంగాల్లో సమాన అవకాశాల కోసం, హక్కుల కోసం పోరాటం సాగిస్తూనే ఉన్నారు. పురుషులతోపాటు ప్రతి రంగంలో పోటీపడుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారు. . అయినప్పటికీ ఇంటా, బయట హింస కొనసాగుతూనే ఉంది. పురుషాధిపత్యం రూపం మార్చుకుని కొనసాగుతుంది. ఎంతో ప్రతిభ సామర్థ్యాలు ఉన్నా రాజకీయ రంగంలో అవకాశాల్లేవు. నిర్ణయాధికారాల్లో భాగస్వామ్యం లేదు. సమర్థవంతంగా పనిచేసినా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పదోన్నతులు, సమాన వేతనాలు పొందలేక అణిచివేతకు, వివక్షకు గురవుతున్నారు. పర్మినెంట్ ఉద్యోగాల కంటే కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తూ సమాన వేతనాలు అమలు చేయడం లేదు. సర్వీస్ రంగంలో గౌరవ వేతనాల పేరుతో దోపిడికి గురవుతున్నారు. అన్ని రంగాల్లో ప్రవేశం ఉన్నట్లు కనబడుతున్నా అంతటా ఏదో ఒక రకమైన వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బహు బేటికా ఇజ్జత్, గర్ వాపస్, మతమార్పిడి, లవ్ జిహాద్, హిజాబ్ నిషేధం లాంటి ఆదేశాలు ముందుకు తెస్తూ స్త్రీల ఎంపిక హక్కును కాలు రాస్తున్నారు. ఎన్నికల ముందు మహిళల ఓట్లను దండుకోవడం కోసం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నామంటూ 33 శాతం రిజర్వేషన్ల చట్టం చేశారు. ఏ చట్టాన్ని అయినా వెంటనే అమలుచేసే మోడీ ప్రభుత్వం వచ్చే ఐదారు సంవత్సరాలలో కూడా మహిళా రిజర్వేషన్ చట్టం అమలు చేసే పరిస్థితి లేదు. స్త్రీలపైహొలైంగిక దాడులు,పసిపిల్లలపైహొ పాశవికమైనహొ అత్యాచార ఘటనలు తెలంగాణలో నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా మహిళలపై మనువాద భావజాలం రుద్దే ప్రయత్నాలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. మహిళ మల్లయోధుల మీద లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ పై కేసు నమోదు చేయడానికి పోరాడాల్సి వచ్చింది. బిల్కిస్ బాను పై సామూహిక అత్యాచారం చేసి, 15 మంది హత్యలకు పాల్పడిన దుర్మార్గులకు క్షమాబిక్ష ప్రసాదిస్తూ విడుదల చేసి సన్మానాలు చేస్తున్నారు. కతువా, హత్రాస్ లాంటి సంఘటనలు జరిగిన సందర్భంలో నేరస్తులను రక్షించే వైపుగా ప్రభుత్వాలు సైతం ప్రయత్నాలు చేస్తున్నాయి. గతంలో పోరాడి సాధించిన చట్టాలను వ్యాఖ్యానించడంలోనూ, తీర్పులు ఇవ్వడంలోనూ కోర్టులు చట్టాల స్ఫూర్తి కి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. సాధించుకున్నహొ చట్టాలను నిలబెట్టుకుంటూ వివిధ రూపాల్లో కొనసాగుతున్న పితృస్వామిక ఆధిపత్యానికి వ్యతిరేకంగానూ, మనువాద భావజాలంతో



ముందుకు వస్తున్న అణిచివేతను ఎదుర్కోవడానికి సంఘటిత ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరంహొ ఉన్నది అన్నారు ఈ కార్యక్రమంలో అర్నీలా, పద్మమ్మ, లక్ష్మ, సమీనా, ఆశ్రిన్, ఉమా, ఆశ, అంజమ్మ ,లక్ష్మి, మరియు జిల్లాలో నుండి వివిధ ప్రాంతాల నుండి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు...

# రాష్ట్ర నూతన డీజీపి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 27 : ఇటీవల తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ను, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# లాల్‌బజార్‌లో డ్రగ్స్ అండ్ జెండర్ సెన్సిటైజేషన్‌పై అవగాహన సదస్సు



.తిరుమలగిరి, జులై 27 (తెలంగాణ కెరటం) తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ సుంకర విజయ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హైస్కూల్ లాల్‌బజార్‌లో డ్రగ్స్ అండ్ జెండర్ సెన్సిటైజేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ రమాదేవితో పాటు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండల నూతన ఎంపీడీఓ గా కే. ప్రవీణ్



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 27 : బెజ్జంకి మండల నూతన ఎంపీడీఓ గా కే. ప్రవీణ్ శుక్రవారం రోజున పదవి భాధ్యతలు స్వీకరించారు.

గతంలో ఎంపీడీఓ గా పని చేసిన లక్ష్మప్ప బదిలీ పై నంగునూర్ మండలానికి వెళ్లారు. నూతన ఎంపీడీఓ కు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు పలువురు నాయకులు స్వాగతం పలికారు.

# వనాలు నాటండి వాటిని సంరక్షించాలి.

**ఈత మొక్కలను నాటిన రామాయంపేట ఎక్సైజ్ ఎస్ ఐ విజయ్ సిద్దార్థ సిబ్బంది.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 27: మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులోని చెన్నె కుంట కట్టకు సుమారు 200 ఈత మొక్కలను నాటినట్లు రామాయంపేట ఎక్సైజ్ ఎస్ ఐ విజయ్ సిద్ధార్థ శనివారం విలేకరులతో అన్నారు. చెరువు కట్టకు ఈత మొక్కలను నాటడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం కుంట కట్టల పైన ఈద వనాలు పెంపకం కోసం నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తొనిగండ్ల గౌడ సంఘం నాయకులు సముద్రాగౌడ్, దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల భద్రత మన బాధ్యత

**- మన ఆరోగ్యం మన చేతుల్లోనే**
**- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట పట్టణంలోని ఇమాం బాద్ రోడ్డు వైపున సుడా సిబ్బంది మొక్కల నాటుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి పరిశీలించారు. ఇమాం బాద్ రోడ్డు డివైడర్ లో మరియు రోడ్డుకు ఇరువైపులా గుంతలు తీసి మొక్కలు నాటించడం జరుగుతుందనీ. వర్షంలో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే రెయిన్ కోట్ లు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల భద్రత మన బాధ్యత అన్నారు. అనంతరం ఆరోగ్య సిద్దిపేట ను తయారు చేయాలన్న మంచి సంకల్పం తో రన్నర్స్ అసోసియేషన్ వారు తేది : 28-07-2024 రోజున రంగనాయక సాగర్ వద్ద నిర్వహిస్తున్న హాఫ్ మారాథన్ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. చెత్త,కవర్,పేపర్ వంటివి లేకుండా శుభ్రం చేయాలని సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ని ఆదేశించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. 21 కిలో మీటర్లు రన్నింగ్ 5 గంటలకు , 10 కిలో మీటర్లు 5:30 నిమిషాలకు మరియు 5 కిలో మీటర్లు 6 గంటలకు నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్ లో పట్టణ ప్రజలు సైతం పాల్గొని విజయవంతం చేసి తమ ఆరోగ్యాన్ని సైతం మెరుగు పరుచుకొవాలన్నరు. కార్యక్రమంలో వనిత (సానిటరీ ఇన్స్పెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట సంఘటన్ యాదిరెడ్డి ఆధ్వర్యంలో హిందూ వాహినిలో చేరికలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,27 : తెలంగాణ రాష్ట సంఘటన్ ముదుపు యాది రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల జిల్లా లోని పలు మండలాలకు చెందిన పలువురు యువకులు హిందూ వాహినిలో చేరారు. ముందుగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన కార్గిల్ అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా సంయోజక్ కొండబత్తిని అమర్ నాథ్, సహా సంయోజక్ వడ్లకొండ శ్రీనివాస్, మతులపురం శివాజీ, సంపర్క్ ప్రముఖ్ గా కోడిపెల్లి విష్ణు, మహిళా.ప్రముఖ్ గా బూస గౌతమి, యువ ప్రముఖ్ గా కునారపు గణేశ్, న్యాయ ప్రముఖ్ గా సూర్య ప్రసాద్, సమాచార ప్రముఖ్ గా అల్లె రాము, ఆర్థిక ప్రముఖ్ గా కైలాష్, కార్యాలయ ప్రముఖ్ గా బూస కిషోర్, బోధన ప్రముఖ్ గా మిట్టపల్లి హరీష్, భూ ఆక్రమణ ప్రముఖ్ గా చిట్యాల రాకేష్, సున్నిత ప్రాంతాల ప్రముఖ్ గా అరుణ్ సాయి, చట్ట విరుద్ధ ప్రముఖ్ గా సూర మహేష్, స్వావలంబన ప్రముఖ్ గా గోనే వినయ్, రాజులు భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని తెలంగాణా ప్రాంత సంఘటన్ ముదుపు యాది రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన దేశం అభివృధిలో, మన హైందవ సంస్కృతిలో మనల్ని చూసి ఎన్నో దేశాలు నేర్చుకుంటూన్నాయని అన్నారు. ఇలాంటి తరుణంలో కొంత మంది రాజకీయ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి హిందువులని చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులు సంగటితం కావాల్సిన అవసరం సమయం వచ్చిందని, హిందూ మతము దూషించిన, మన సంస్కృతిని అవమాన పరిచిన వాళ్ళని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశ కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క హిందూ వాహిని కార్యకర్త దేశం కోసం, మన హైందవ ధర్మం పట్ల కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు సూచించారు. తొందర్లోనే జిల్లా వ్యాప్తంగ అన్ని గ్రామాల్లో మండల, పట్టణ కేంద్రంలలో పూర్తి స్థాయి కమిటీలను వేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ వేముల సంతోష్, తెలంగాణ ప్రాంత అధ్యయన ప్రముఖ్ గట్ల ప్రకాష్, హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, మరియు ఎస్ఐలు సిబ్బందితో కలిసి గత నెల రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో మరియు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 12, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి ? 8000/-వేల రూపాయల జరిమాన విధించారనీ తెలిపారు ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం అందించే దే 'డయల్ 100' వ్యవస్థ.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27:జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బందితో డయల్ 100 కాల్స్ పై సమీక్షా సమావేశం నిర్వహించి వారికి డయల్ 100 కాల్స్ విదులను గురించి సిబ్బందికి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు సర్వకాల సర్వావస్థల్లోనూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి తీరు జనం మెచ్చేలా ఉండాలనే ఉద్దేశంతో పోలీసు విభాగం కొన్ని వ్యవస్థల్ని ఏర్పాటు చేసింది. అందులో '100' నెంబర్తో కంట్రోల్ రూమ్ను అందుబాటులోకి తీసుకువచ్చింది. '100' విధానానికి మరింత సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శకత, జవాబుదారీతనం జోడిస్తూ 'డయల్-100' వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని ప్రతి ఫోన్ కాల్ను రికార్డు చేసే ఇక్కడి సిబ్బంది ఆ సమస్య పరిష్కారమయ్యాకే దాన్ని క్లోజ్ చేస్తారు. ఈ విధానంపై అనునిత్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంది. శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందుండి డయల్ 100 కాల్స్ పై తక్షణమే స్పందించాలని సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితలకు న్యాయం చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల ధన, మాన, ప్రాణ, రక్షణను కాపాడాల్సిన బాధ్యత పోలీస్ వ్యవస్థపై ఉందన్నారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే బ్లూ కోట్స్ సిబ్బంది ఆపద సమయంలో ముందుండాలన్నారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న జనాభాలో సాంకేతికంగా మార్పులు చెందుతున్నాయని ఈ తరహాలో నేరాలు బాగా పెరుగుతున్నాయన్నారు. నేరాలను అరికట్టడంలో పోలీస్ వ్యవస్థలో కూడా మార్పులు రావాలని కోరారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు బ్లూ కోట్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితిలో ఉన్నా సంబంధిత ప్రదేశాలకు వెళ్లి బాధితులకు సహాయం చేయాలన్నారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు డయల్ 100 సర్వీస్ చాలా పటిష్టంగా ప్రతిష్టాత్మకంగా ప్రజలు వినియోగించుకుంటున్నారని ప్రజలకు ఎటువంటి విపత్కర పరిస్థితిలో అయిన పోలీసు వారి సహాయం కావలసినపుడు ప్రజలు 100 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని వెనువెంటనే దగ్గరలో ఉన్నటువంటి పోలీసు సిబ్బంది వెళ్ళి అట్టి వారిని విచారించి వారి ప్రాబ్లం ని సాల్వ్ చేస్తారని జిల్లాలో దీని కోసం ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్ని ఏర్పాటు చేసి అక్కడ నుంచి ఈ 100 కాల్స్ నీ మానిటరింగ్ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లోని ఎన్. హెచ్. ఓ గారు ఆ పోలీస్ స్టేషన్ వచ్చినటువంటి కాల్స్ లను క్షుణ్ణంగా పరిశీలించి



వారికి ఫోన్ చేసి అక్కడికి వెనువెంటనే బ్లూ కోల్ట్ లేదా పెట్రోల్ కార్ టీమ్ ను పంపించి వారి యొక్క ప్రాబ్లం తొందరగా సాల్వ్ చేయడం జరుగుతుంది. కానీ కొంతమంది రాత్రి పూట మత్తు పానీయాలు సేవించి డయల్ 100 కాల్ చేయడం జరుగుతుంది. అట్టి వారిని పోలీస్ స్టేషన్ కి ఉదయం పూట పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్ని పోలీసు స్టేషన్ %హెూ% లకు సూచించారు. ఇట్లా కొంతమంది చేయటం వలన %ఖుఅశ్రీ% 100 సర్వీస్ ప్రతిష్ట దెబ్బతింటుందని, ఆపదలో ఉన్న వారికి సరియైన సేవలు అందవని అలాంటి వారి పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎస్పి ఎస్ హెచ్ ఓ లకి సూచించారు. అలాగే ఆకతాయిలు, తాగుబోతులు అనవసరంగా 'డయల్ 100' కాల్స్ చేస్తే అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. 100 డైల్ కాల్ నీ అత్యవసర పరిస్థితిలో మరియు విపత్కర పరిస్థితి లో పోలీసు వారి సహాయం కావాలనుకునేటప్పుడు తప్పని సరిగావినియోగించుకోవాలన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన చెదలు సత్యనారాయణ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,27 : జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, బిసి సాధికారిక సంఘం తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ బదినేని రాజేందర్ లు శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. జగిత్యల జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరానికి రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆర్థిక కార్యదర్శి బండారు శంకర్, ఉపాధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, సంయుక్త కార్యదర్శి రమేష్, బండారి రాజ్ కుమార్, మరాఠా సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



కలెక్టర్ బాదావత్ సంతోష్. తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 27): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో అధికారులు తమకు అప్పగించిన విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేపు ఆదివారం కల్వకుర్తి పట్టణంలో మాజీ కేంద్రమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రారంభం, మరియు కల్వకుర్తిలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కలో జరగనున్న బహిరంగ సభ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అధికారులకు అప్పగించిన విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం కల్వకుర్తి తాహసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో సీఎం పర్యటన, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షి నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా తలెత్తరాదని సూచించారు. హెలిప్యాడ్ ప్రదేశంలో విధులు నిర్వహించే అధికారి పూర్తి సమన్వయ అధికారిగా ఉంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు ప్రయాణించే వెంబడి అవసరమైన బారికేడ్లను ఆర్అండ్బీ అధికారులు, శానిటేషన్, పచ్చదనం, బయో టాయిలెట్ వంటి ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చూసుకోవాలన్నారు. కోట్ర వద్ద దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహ ప్రారంభం, బహిరంగ సభ స్థలం వద్ద నిధులు నిర్వహించే అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఏ అధికారికి ఎక్కడ ఏ బాధ్యతలు అప్పగించారో ఆ అధికారి ఆ బాధ్యతల్లో పూర్తిస్థాయి నిమగ్నమై ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వర్తించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి కల్వకుర్తి స్టేడియం గ్రౌండ్లో ఎలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు కోట్ర వద్ద దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లు, బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పి భరత్, కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# దుబ్బాకలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

- బిజెపి తెలంగాణ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్
- జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్
- పిఎసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ కాల్వ నరేష్



దుబ్బాక:జూలై27,(తెలంగాణ కెరటం) బిజెపి తెలంగాణ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, పిఎసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ అన్నారు. శనివారం నాడు దుబ్బాక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు,తెలంగాణ రాష్ట్రం బీజేపీ పార్టీకి ఎనిమిది ఎంపీ సీట్లు ఇస్తే తెలంగాణ రాష్ట్రానికి బిజెపి పార్టీ గాడిది గుడ్డు ఇచ్చిందని వారు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్పుల్లో కూడుకుపోయిన రాష్ట్రాన్ని మోదీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకుంటామని అనేక సందర్భంలో ఇచ్చినటువంటి హామీలను గుర్తు చేశారు. కేంద్ర మంత్రుల చేతగానితనం వలనే బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురాని కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని ధర్నాలు రాస్తారోకోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆకుల. భరత్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్,మంద శ్రీనివాస్,బురాని శ్రీకాంత్,కేసరి శ్రీనివాస్,రైతు సంఘం జిల్లా నాయకులు మల్లు గారి చంద్రారెడ్డి, ఐరెని సాయి గౌడ్,నక్క బాల వెంకన్న, మొహమ్మద్ సలీం,దేవుని రాజు,చంద్రం, తేజ. సాయి. తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బంది ఉండకూడదు

- సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేటకు బదిలీపై నూతనంగా వచ్చిన ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సిద్దిపేట పట్టణంలో ఉన్న ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలను మరియు ట్రాఫిక్ పాయింట్లను ట్రాఫిక్ సిగ్నల్స్ ను సిద్దిపేటలో ఉన్న మెయిన్ చౌరస్తాలు బిజెఆర్,న్యూ బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్, రైతు బజార్, సుభాష్ రోడ్, గాంధీ రోడ్, విక్టరీ,ముస్తాబాద్ ఎక్స్ రోడ్, కాంచిట్ చౌరస్తా, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా, నాగదేవత టెంపుల్ చౌరస్తా, ఎల్లమ్మ టెంపుల్ చౌరస్తా, వేములవాడ కమాన్, రంగీలా దాబా, నర్సాపూర్ ఎక్స్ రోడ్, రంగదాంపల్లి ఎక్స్ రోడ్, ఎన్సాన్ పల్లి చౌరస్తా, తదితర ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ పాయింట్లు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ట్రాఫిక్ నియంత్రణ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

త్వరలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారస్తులు, పుర ప్రముఖులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు మరియు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రతిరోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 27 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గత వారం రోజులుగా కంగ్టి మండలంలో వాన ముసురు వదలడం లేదు. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తడిసి ముద్దవుతున్నారు. మరో మూడు రోజులు వాన ముసురు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో కంగ్టి మండల ప్రభుత్వ వైద్యాధికారి నాగమణి ప్రజలను అక్రమంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వెళ్లి వెద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పార్టీలు పక్కన బెట్టి కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,27 : పార్టీలు పక్కన బెట్టి కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ కోరారు. శనివారం జరిగిన కోరుట్ల మున్సిపాల్ సాధారణ సమావేశంలో కొందరు కౌన్సిలర్లు ప్రజా సమస్యలు, వార్డు సమస్యలపై మాట్లాడకుండా తాము బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి వెళ్ళామని, గతంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీకి వెళ్ళామంటూ రాజకీయాల గురించి మాట్లాడడం సరికాదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని చాలా ప్రాంతాల్లో సమస్యలు ఉన్నాయని, ముందుగా వాటి మీద దృష్టి పెట్టాలని కోరారు. ప్రజలు తమను ఎన్నుకున్నది వార్డు అభివృద్ధి కొరకు అన్న విషయం మరిచిపోయి పార్టీలు, రాజకీయాలపై మాట్లాడ్డం సరి కాదని హితవు పలికారు. గతంలో బిఆర్ఎస్ లో ఉన్నాం ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్నాం ఎక్కడ ఉన్న గాని మేమే కింగ్ అంటూ సమావేశంలో మాట్లాడుకోవడం బాధాకరమని అన్నారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం అత్యవసరంగా నిధులు కేటాయించి ఆయా వార్డులలో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లను కోరగా, దానికి కమిషనర్, మున్సిపల్ చైర్మన్ లు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పార్టీలు పక్కన బెట్టి కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన అధికారులు, మునిసిపల్ చైర్మన్ లను కౌన్సిల్ సమావేశంలో కోరారు. కోరుట్ల పట్టణంలో దేవదాయ భూములు, మున్సిపల్ లే అవుటు 10% భూములు, కాలువల ప్రక్కన 30,40 ఫీట్ల రోడ్లు, చెరువుల వద్ద రోడ్లు, వాగులో ఎండాకాలం టైంలో కబ్జా చేసి నిర్మించిన ఇండ్లు ఈ వర్షాకాలంలో బట్టబయలు అయినాయని, అధికారులు ముందుగా వాటిపైన దృష్టి పెట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆక్రమణలకు గురైన చెరువులు, వాగుల భూములకు హద్దులు నిర్మించి, అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా మహంకాళి మాత బోనాల పండుగ.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: లోకాలనేలే మహంకాళిమాత బోనాల పండుగ అమ్మోరు గడ్డ అమ్మవారికి కళ్యాణ కార్యక్రమం మహిమగల మాత రామాయంపేట మహంకాళి పట్టణంలో వివిధ సంఘాల తొట్టెల ఊరేగింపులు అమ్మ పండుగకు భక్తుల జన సందోహం. జగదాంబ కాళికా. ప్రసన్న భగవతి శైలపుత్రి అపర్ణ మహిషాసుర మర్దిని. దుర్గా రాక్షస సంహారిని ఆదిశక్తి విశ్వపాలిని. కపాలిని కరుణాకరి జనని జగదీశ్వరి ఇలా ఎన్ని పేర్లు పెట్టి పిలిచిన పలికే అమ్మ ఆదిశక్తి అమ్మవారు. ఆమె విశ్వకారిణి విశ్వ నిర్మాణ. కర్త. బ్రహ్మాండస్వరూపిణి అండపిండ బ్రహ్మాండాలను పుట్టించిన. సర్వాధికారిని. దేశంలో ఏ రాజ్యంలో అయినా అమ్మకు ఏదో పేరుతో కొలుస్తుంటారు కొలిచిన వారికి కొంగు బంగారం గా అమ్మవారు కాపాడి రక్షిస్తుంటది ఆషాడ మాసంలో తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు బోనాలు తొట్టెల ఊరేగింపులు గొర్రెపోతుల కొటారు. బండ్లు ప్రదక్షిణ చేస్తుంటాయి ఎన్నో వేల సంవత్సరాలుగా ఎక్కడ చూసినా దుర్గమ్మ స్వరూపం కనిపిస్తుంది. అమ్మవారు. ఆదిభద్యంతర రూపిని అయినా మహంకాళి రూపంలో అమ్మవారు ఎల్లప్పుడూ భక్తులను కాపాడుతుంటారని భక్తుల ప్రగాఢ నమ్మకం. రామయంపేట పట్టణంలో వందల సంవత్సరాల క్రితం వెలిసిన మా అమ్మోరు గడ్డ మాంకాలమ్మ పట్టణానికి రక్షకురాలుగా ప్రజలకు వరాల. మాతగా రామాయంపేట. ప్రజలు అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధతో పూజించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ప్రతిరోజు కూడా అమ్మవారి గుడికి వందల మంది నిత్య దర్శనంతో నిత్య పూజలతో అమ్మోరు గడ్డ మహంకాళి అమ్మ గుడి అలరారుతుంది ఇప్పటి ధర్మకర్తలైన సరాపు పూర్వీకులకు ఇక్కడ కలరా. ఇతర రోగాలు సోకినప్పుడు అమ్మవారిని ప్రతిష్టించిన అనంతరం అమ్మవారి దయతో రోగాలు పటాపంచలు అయ్యాయని అందుకే అమ్మోరు గడ్డ అమ్మవారిని రామాయంపేట పట్టణ ప్రజలు భక్తి విశ్వాసాలతో మొక్కులు మొక్కుకొని అప్పచెప్పుకొని పూజలు నిర్వహిస్తుంటారు గతంలో అమ్మవారికి. బలితో జంతు బలులను . కూడా ఇక్కడ జరిగేవి కానీ అమ్మవారిని సాధు స్వరూపిణిగా కరుణ స్వరూపిణిగా ఇప్పుడు పూజలు అందుకుంటున్న ది నిత్య ప్రసాద వితరణ ప్రతి శుక్రవారం. ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు ప్రతి ఆషాడ మాసంలో. వార్షిక ఉత్సవాలను దేవి. శరన్నవరాత్రులను కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి ఆదివారం అమ్మవారికి. పట్టణంలోని వివిధ సంఘాలవారుగా బోనాలు సమర్పణ జరుగుతుంది దుర్గా యువసేన సగర్ యువసేన ఆధ్వర్యంలో తొట్టెలు ఊరేగింపులు గొర్రెపోతుల. కొటారు బండ్లు భారీ ఎత్తున పోతరాజులతో. ఎంతో వైభవంగా నృత్యాలతో ఉత్సవాలు జరుగుతాయి. మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు. శాశ్వత ధర్మకర్త సరాపు పాండురంగ చారి తెలిపారు. శనివారం సత్యనారాయణ వ్రతం అమ్మవారికి కళ్యాణ ఉత్సవం నిర్వహించారు.

# కొండపాక "108" సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేందర్ కు వరించిన "స్టార్ ఈఎంటి" అవార్డు

దుబ్బాక:జూలై27,(తెలంగాణ కెరటం) తెలంగాణ రాష్టంలోని జివికె ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసుల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా(సిద్ది పేట, మెదక్, సంగారెడ్డి)నుండి వివిధ సమయాలలో ప్రమాదాలు జరిగినప్పుడు, మరియు వివిధ రకాల ఘటనలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవసరమైన అత్యవసర ప్రాథమిక చికిత్సను( గోల్డెన్ హావర్) 108 వాహనంలోనే అందిస్తూ బాధితులను ప్రాణాపాయం నుండి వారి విలువైన ప్రాణాలు కాపాడటంలో అత్యుత్తమ ప్రదర్శనకు గాను మరొక్కసారి సిద్దిపేట జిల్లా కొండపాక "108" వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ బైండ్లకు మరొక్కసారి ( స్టార్ ఈఎంటి) "ఉత్తమ మెడికల్ టెక్నీషియన్అవార్డు" వరించటం జరిగింది. శుక్రవారం మెదక్ జిల్లా "108"కార్యాలయం లో ఊమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ అఫ్రోజ్,మరియు ఇంస్ట్రుక్టర్ ప్రమోద్ చేతుల మీదుగా ఈ అవార్డు ఇవ్వటం జరిగింది. అనంతరం మహేందర్ మాట్లాడుతూ,"స్టార్ ఈఎంటి" అవార్డు రావటం పట్ల మహేందర్ సంతోషం వ్యక్తపరిస్తూ మరియు ప్రాణపాయ పరిస్థితిలో వున్నా వారిని కాపాడటం లో వున్నా అనుభూతి జీవితంలో మరచిపోలేము అని మహేందర్ తెలిపాడు. తనకు అవార్డు రావటం కోసం తనకు ఎప్పటికప్పుడు తన విధి నిర్వహణలో విలువైన సలహాలు, సూచనలు అందించిన ఇంస్ట్రుక్టర్స్ వేంకటేశం, హరిశంకర్ లకు మహేందర్ ధన్యవాదాలు తెలియజేశారు.

# అబ్దుల్ కలాం సేవలు చిరస్మణీయం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 27: ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని నాగపూరి గ్రామ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెలికట్టే ఐలయ్య, మల్లికార్జున్ అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలు శనివారం నాగపూరి గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతి గా అబ్దుల్ కలాం ఎనలేని సేవలు అందించారన్నారు. అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. భారతదేశం ఖ్యాతిని ప్రపంచ నలుమూలల కు వ్యాపింపజేశరన్నారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,అబ్దుల్ కలాం సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తుమ్మ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండమీది కర్ణాకర్,ఉపాధ్యక్షులు గుడేపు మహేష్ ప్రతినిధులు తలారి శ్రీనివాస్, నాగపురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మహిళలు సిద్ధంగా ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 27: మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమపథకాలు మహిళల పేరిట అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు రాజకీయల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మహిళా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# క్రిడారంగానికి బడ్జెట్ లో పెద్ద పీట వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

క్రికెట్ అసోసియేషన్ మెదక్ జిల్లా సెక్రెటరీ మహేందర్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎన్నడూ లేని విధంగా పెద్ద యెత్తున 325 కోట్ల రూపాయలను కేటాయించడం హర్షణీయమన్నారు,ఈ ప్రభుత్వం క్రీడల పట్ల వారికి ఉన్న చిత్త శుద్ధినీ ఇ కేటాయింపుల ద్వారా తెలుస్తుందన్నారు. క్రిడారంగానికి మంచి రోజులు వచ్చినట్లేనని ఈ కేటాయింపుల ద్వారా అర్థమవుతుందన్నారు. అంతే కాకుండా భవిషత్ లో స్పెషల్ గా గ్రాంట్ కూడా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి తెలపడం జరిగింది. క్రీడలను ప్రోత్సహించాడనికి బడ్జెట్ లో పెద్ద పీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణచైర్మన్ శివసేన రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం

- పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం



తెలంగాణా కెరటం :మెట్పల్లి ప్రతినిధి, జూలై 27: విద్యార్థుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ""బి.సత్య ప్రసాద్"" అధికారులను ఆదేశించారు. శనివారం రోజున మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఘటన పై ఆయన విద్యార్థులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అస్వస్థతపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. జరిగిన ఘటనపై పూర్తి నివేదికను వెంటనే సమర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులకు కిటికీలు లేకపోవడం, పారిశుద్యం సరిగా లేక పోవడం మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఘటనపై విచారణ చేసి, ఆరోపణలు ఎదుర్కొంటున్న గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు వచ్చారు.....

# అంకెల గారడీగా రాష్ట్ర బడ్జెట్

**బీజేపీ మండల అధ్యక్షుడు పాండు**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీగా ఉందని బీజేపీ మండల అధ్యక్షుడు కాశెట్టి పాండు విమర్శించారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో విలేకరులతో పాండు మాట్లాడుతూ. ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చదివింది.. ఆర్థిక బడ్జెట్ట లేదంటే, అప్పుల పత్రమా అనేది క్లారిటీ లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసు అసలే లేదన్నారు. ఈ బడ్జెట్తో రాష్ట్ర ప్రజలకు మిగిలింది 'గాడిద గుడ్డే అని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే కేసీఆర్ కు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లాల్‌బజార్‌లో డ్రగ్స్ అండ్ జెండర్ సెన్సిటైజేషన్‌పై అవగాహన సదస్సు



.తిరుమలగిరి, జులై 27 (తెలంగాణ కెరటం) తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ సుంకర విజయ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హైస్కూల్ లాల్‌బజార్‌లో డ్రగ్స్ అండ్ జెండర్ సెన్సిటైజేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ రమాదేవితో పాటు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేసిన,రవాణా చేసిన అన్ని కట్:సిర్గాపూర్

- మండల పోలీస్ అధికారి ఎస్ఐ వెంకట్ రెడ్డి




తెలంగాణ కెరటం : సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ మండల ప్రజలకూ ముక్య గమనిక ఎవరైనా గంజాయి సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరన్నా అమ్మిన కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతోంది మరియు ప్రభుత్వం నుండి వచ్చే అనీ పథకాలు కూడా కట్ చేయబడును రైతు బంధు, కరెంట్ కనెక్షన్ , పంట బీమా అన్ని గవర్నమెంట్ పతకాలు నిలిపివేయబడును మరియు జైల్ కు వెళ్తారు మరియు వారి పై ప్రత్యేక నిఘా ఉంచబడును. ఎవరికన్నా ఇన్ఫర్మేషన్ తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును.

# ఆత్మకూర్ చెరువుని ప్రత్యక్షంగా పరిశీలించిన జువ్వాడి నర్సింగ రావు........



తెలంగాణా కెరటం :మెట్పల్లి ప్రతినిధి :జూలై 27: మెట్ పెల్లి మండలం ఆత్మకూరు చెరువు మత్తడి తెగి పరడంతో, విషయం తెలుసుకున్న జువ్వాడి నర్సింగరావు ప్రత్యక్షంగా వెళ్లి చెరువుని పరిశీలించి,సంబంధిత అధికారి ఇరిగేషన్ డీఈతో మాట్లాడి,తక్షణమే సమస్యను పరిష్కరించాలని సూచించారు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆకుల లింగారెడ్డి,కమలాకర్ నేరెళ్ల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు...

# ప్రాణాలు కాపాడటంలో టాప్‌లో ఉత్తర్‌ప్రదేశ్ !



ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితుల్లో, అంబులెన్స్‌లు త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే కొంచెం ఆలస్యమైనా ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, కాల్ వచ్చిన వెంటనే అంబులెన్స్ వచ్చే 12 రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. జీవీకే నివేదిక ప్రకారం.. అత్యంత వేగవంతమైన ప్రతిస్పందన సమయం కేవలం 7.3 నిమిషాలే అని తేలింది. తెలంగాణ 13.14 నిమిషాలతో 6వ స్థానంలో ఉంది.

# ధరణి పెండింగ్ కేసుల పరిష్కరించాలి.

- భూ రిజిస్ట్రేషన్ లలో స్లాట్స్ బుక్ చేసుకున్నవారికి సమయం ప్రకారం రిజిస్టే)షన్లూ చేయాలి.
- ప్రజావాణి లో ఇచ్చిన ధరఖాస్తులకు లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలి.
- అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, భోజనం తో పాటు అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు.
- పాఠశాలలో ఉన్న సమస్యలన్నీ తొలగిస్తాం.
- ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ నాలుగవ తరగతి విద్యార్థులకు గణితం పాఠాలు.
- జీరో విద్యుత్ బిల్, గ్యాస్ సబ్సిడీ లు అందుతున్నాయా ?
- మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- పశు వైద్యశాలలో సమయపాలన పాటించాలి.
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా మాసాయిపేట గ్రామ,మండల కేంద్రంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం,ప్రాథమిక పాఠశాల, పశువైద్యశాలను తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలోని ధరణి పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో భోజన ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా మారి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు. విద్యార్థులను గణితంలో వివిధ ప్రశ్నలడుగుతూ సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఉన్నారని,చాలా బాగా చదువుతున్నారని , విద్యార్థుల్ని ఉపాధ్యాయుని అభినందించారు. మండల కేంద్రంలోని వాడలన్నీ తిరుగుతూ జీరో విద్యుత్ బిల్లు ,గ్యాస్ సబ్సిడీ పొందుతున్న లబ్ధి దారులను పలకరించారు. జీరో కరెంట్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ పొందుతున్న లబ్ధిదారులతో వివరాలను,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ మాసాయిపేట మండలంలో ధరణిలో పెండింగ్ కేసుల పూర్తి చేయాలన్నారు. భూ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి సమయం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారికి ,వారి సమస్యలపై లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వాలని అధికారులను సూచించారు. అంగన్వాడీలలో పౌష్టికాహారమైన భోజనం అందించాలనీ, అంగన్వాడి లో ఉన్న వంట గదిని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత కలిగిన విద్య, భోజనం తో పాటు అర్హత కలిగిన,అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, ఉత్తమమైన బోధన ఈ పాఠశాలలో జరుగుతుందని విద్యార్థులనఅభినందించారు. తానే స్వయంగా విద్యార్థులకు గణితం పాఠాలు బోధిస్తూ గణితంలో ఉన్న మెలకువలను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలో ఉన్న వాడలన్నీ పరిశీలిస్తూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిలవకుండా చూడాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. జీరో విద్యుత్ బిల్లు,గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులతో మాట్లాడుతూ అర్హత కలిగిన అందరికి జీరో బిల్లు ,సబ్సిడీ గ్యాస్ అందాలన్నారు. పశు వైద్యశాలలో అధికారులు సమయపాలన పాటించి,అన్ని రకాల మందులను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి.




సిపిఐఎం పార్టీ డిమాండ్. తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 27): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు కి సమస్యల పైన వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా అచ్చంపేట పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, మహేంద్ర నగర్ ఏడవ వార్డు చిలుక శాస్త్రపు గేరిలోని, సమస్యలను తెలుసుకోవడం జరిగిందని ప్రధానంగా ఉన్న సమస్యలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 152 ఇళ్లకు ఒక్కటే బోరు ఉందని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల కలెక్షన్ ఇవ్వాలని, అన్నారు. మెయిన్ రోడ్ నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు బీటి రోడ్డు వేయాలని, రాజు నగర్ కాలనీలో ఇంటర్నల్ రోడ్లు విద్యుత్ స్తంభాలు లేని చోట విద్యుత్ స్తంభాలు నాటి వాటికి బల్బులు వేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కొంత మందికి ఇల్లు ఉన్న వాళ్లకు ఇచ్చినారని, అట్టివారిని విచారణ జరిపి లేని వాళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏ బి,సి, డి,ఇ ,ఎఫ్, ఎన్, ఓ, పి క్యు ఎం ఎన్ బ్లాకులలో ఉన్న ఇండ్లకు డ్రైనేజీ సౌకర్యం కల్పించి లెట్రిన్ కనెక్షన్ ఇవ్వాలని, స్తంభాలకు బల్బులు లేక పాములు రాత్రిపూట ఇళ్ళలో సంచారం చేస్తున్నాయని, వెంటనే బల్బులు వేయాలని అన్నారు. రాజీవ్ నగర్ కాలనీలో ముళ్ళ పొదలను తొలగించాలని అన్నారు మిషన్ భగీరథ నీళ్లను ప్రతి ఇంటికి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. చిలుక శాస్త్రపు వారి కాలనీలో మురుగు కాలువ సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సమస్యలన్నీ 20 రోజులలో పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందే రిలే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెంటమ్మ, టి అరుణ, ఆరిఫా, లింగమ్మ, షబానా బద్దుల శాంతమ్మ, సువర్ణ, డి లక్ష్మి, బూరం పార్వతమ్మ, ఏ అనిత, టి రాములు, కే లక్ష్మి, పి కవిత, కృష్ణయ్య, రవీందర్ గౌడ్, రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలోని మూడవ వార్డులో వర్షం నీళ్ళు నిలవకుండా చర్యలు చేపట్టడం జరిగింది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని మూడో వార్డులో వర్ష బావ పరిస్థితుల వలన మురికి కాలువల లోనీరు నిల్వ ఉండటం వల్ల ప్రక్కన ఉన్నటువంటి కుటుంబాలకు ఇబ్బంది అవుతున్న విషయాన్ని కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కి దృష్టికి తీసుకురాగా శనివారం [redacted]

వాసులు పాల్గొన్నారు. ప్రస్తుతం వర్షం పడుతున్న సందర్భంగా జెసిబి ద్వారా మెయిన్ రోడ్డుకు పోయే [redacted]

## మంజీరా విద్యాలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శనివారం రోజున ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రతి సంవత్సరము ఘనంగా పాఠశాలలో బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి మాట్లాడుతూ బోనాల పండుగ 18వ శతాబ్దంలో 1983లో జంట నగరాల్లో వినాశకరమైన ప్లేగు విజ్రంభించి అనేకమంది ప్రాణాలను బలిగొన్నప్పుడు ఉజ్జయినిలో ఉన్న మిలిటరీ బెటాలియన్ ప్లేగు నివారణ కోసం ఎల్లమ్మ దేవిని ప్రార్థించడం అది అనాదిగా వస్తుంది. బోనం అనగా భోజనం వికృతి పదం. హిందూ సంప్రదాయం ప్రకారంగా కుండలలో పచ్చ అన్నం, బెల్లం నైవేద్యాలుగా సమర్పించడం జరుగుతుంది. ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు ధూప,దీప నైవేద్యాలతో అమ్మవారిని కొలవడం జరుగుతుంది. బోనాలతో పాటుగా వేపాకులు మామిడి ఆకులు తోరణాలుగా పెట్టడం వలన, మహిళలు కాళ్ళకి పసుపులు పెట్టుకోవడం వల్ల యాంటీబయటిక్ గా పనిచేసి అనేక అంటూ వ్యాధుల నుంచి రక్షించడం జరుగుతుంది.ఆ విధంగానే మా పాఠశాలలో ఈ సంవత్సరము ప్రత్యేకంగా అష్టలక్ష్మిల రూపంలో అమ్మవారిని కొలిచాము,లక్ష్మీదేవి, స్వరూపాలు ఆదిలక్ష్మి , గజలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి ,మోక్ష లక్ష్మి, సంతానలక్ష్మి ,విద్యాలక్ష్మి ,ధైర్యలక్ష్మి,గా అందంగా అమ్మవారిని అలంకరించి,విద్యార్థిని విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులలో వచ్చి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అఖిలేష్ రెడ్డి, సాయి, రిత్విక్ రెడ్డి,వల్లభ,సుష్మేంధర్,రామ్ చరణ్, పోతరాజుల రూపంలో వచ్చి విద్యార్థులందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ,మౌనిక,మీనా, శ్రీశైలం, యాదగిరి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవ సందర్బంగా నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంకి భారీ స్పందన



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం దేశం కోసం అసువులు బాసిన మన వీర జవానుల యాదిలో దేశ సరిహద్దులో మన కోసం పోరాటం చేసే సైనికుల స్ఫూర్తితో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ, సభ్యులు.ఓం ప్రకాష్,కోటారి నర్సింలు.సంతోష్ రావు పాటిల్,యస్,చిరంజీవి,అర్జున్,నాధన్ ద్యాని,సంగమేశ్వర్. యూసుఫ్ పాటిల్,రాజుకుమార్ శ్రీ మహాలక్ష్మి హాస్పిటల్ మేనేజ్మెంట్ మహ్మద్, శేఖర్, విట్టల్, ప్రభుత్వ వైద్యులు శ్రీరంగం, సంగారెడ్డి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ విజయ్,.. ఖేడ్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సిబ్బంది సత్యనారాయణ,జగన్ స్టాఫ్ నర్స్ లత, రాథోడ్, సుధాకర్, దత్తు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాటశాలలో మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వన వెూఅహెూత్సవం కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసన సభ్యులు పిల్లలతో కలిసి మొక్కలను పాఠశాల ప్రాంగణంలో నాటడం జరిగింది ఆనతరం శాసన సభ్యులు మాట్లాడుతూ మన పెద్దల ఒక మాట చెప్పారు వృక్షో రక్షతి రక్షతః అని మనం వృక్షాలని కపడుకుంటే ఆ వృక్షాలు మనల్ని కపడతాయి అని మొన్నటి ఎండ కాలంలో మనం చూసాం ఎంత వేడి అయిందో మళ్ళీ అలాంటి సంఘటన మళ్ళీ రాకూడదు అంటే మనం ఎంత వీలైతే అన్ని చెట్లని నాటలి మిరే రేపటి తరం కాబట్టి మీ పైనే బాధ్యత ఉందని తెలిపారు.

కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు, ప్రిన్సిపాల్ చార్లెస్,వైస్ ప్రిన్సిపాల్ కె అర్చన, డిప్యూటీ వాడెన్ కవిత,విశాల, అరవింద్,యాదగిరి, రాజు, నగేష్,సురేష్, శివరాజ్, రవీందర్, విజయ్ కుమార్, సూర్య, శ్రీశైలం, లక్ష్మణ్. సామెల్ ,శివ,ప్రకాష్,అశోక్, దాంలా నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,నాయకులు రమేష్ చౌహాన్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు వివేకానంద,హన్మాండ్లు రాజేష్,సద్దాం,నర్సింలు మరియు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం సర్దన గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 27: మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ బిజెపి మండల కార్యవర్గ సమావేశం సరదాన గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు నిజాంపేట మాజీ జెడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్ బిజెపి సీనియర్ నాయకడు జి.ఎల్ నర్సింగరావు,మెదక్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కడ దేవి మధుసూదన్ రావడం జరిగింది. పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే లోకల్ ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ కంకణ బత్తుల ఈ పని చేయాలని పార్లమెంటులో ఏ విధంగా అయితే చట్టాచాటినము లోకల్ ఎలక్షన్ లో కూడా కచ్చితంగా చట్టాచాటూతమని ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా ఉంటామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై అవి అమలు అయ్యేదాకా పోరాటం చేస్తామని రైతులకి ఇచ్చిన మాట కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ పార్టీని నిలదీస్తామని మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వదలపర్తి శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షుడు రూపేందర్, మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్, కుమార్ నాయక్, పోచయ్య, రాజ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జులు అనిల్ కుమార్, సంజీవరెడ్డి, లక్ష్మణ్,బ్రహ్మం, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ కంగ్టి :



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 26 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మారుతి రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సోసైటీలో ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. రైతులకు సరిపడ యూరియా డిఎపి అందుబాటులో ఉందని, రైతులందరికీ అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. పంపిణీ కార్యక్రమంలో రైతులు , పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూర్ 24 కౌన్సిలర్ శ్రీకాంత్ శ్రీలత నిర్వహించిన





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 27 తాండూర్ లోని వార్డు నెంబర్ 24 పాండురంగ కాలనీ మరియు మల్రెడ్డిపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులుగా ఉన్నటువంటి డ్రైన్ మరియు కల్వట్ నిర్మాణాన్ని ఈరోజు తాండూర్ మున్సిపల్ చైర్మన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాహు శ్రీలత బాలప్ప ప్రభాకర్ గౌడ్ ,భీమం , మున్సిపల్ కమిషనర్, %ఖు.వ% ,సంతోష్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

## మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 27):దేశంలో అణు, శాస్త్రీయ రంగాలను సరికొత్త మార్గ నిర్దేశం చేసిన దార్శనికుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలు స్వర్గీయ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , మండల అధ్యక్షులు దొడ్ల నరసయ్య యాదవ్, అచ్చంపేట పట్టణ అధ్యక్షులు కటకం రఘురాం, అంతటి మల్లేష్, వార్డ్ కౌన్సిలర్లు గౌరీ శంకర్, ఆకుల వెంకటేష్, ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మైనార్టీ మండల అధ్యక్షులు రఫీ, ఐ ఎన్ టి యు సి అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ పాష, అచ్చంపేట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాజా, ఉపాధ్యక్షులు విష్ణు, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనోదిన్, రమేష్ గౌడ్, శ్రీశైలం, సుధాకర్ బాబు,లక్ష్మణ్, ఖాజా, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ మీదుగా 'భారత్ గౌరవ్' రైలు!

ఏపీ, తెలంగాణ ప్రజలకు శుభవార్త చెప్పింది ఐఆర్‌సీటీసీ. %×=జుజ% ఆధ్వర్యంలో "భారత్ గౌరవ్" పర్యాటక రైలు ఆగస్టు 4న హైదరాబాద్ నుంచి బయలుదేరనుంది. ఈ భారత్ గౌరవ్ రైలు ఆగస్టు 4వ తేదీన సికింద్రాబాద్‌లో ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా తిరువన్నామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరులకు వెళ్తుందని అధికారులు తెలిపారు.

## సమస్యల వలయంలో అచ్చంపేట బాలుర కళాశాల ఎస్టీ హాస్టల్.

– ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 27): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం వసతి గృహాల సర్వే లో భాగంగా శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని కళాశాలకు సంబంధించిన ఎస్టీ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహంలో చాలా అనేకమైన సమస్యలు ఉన్నాయని విద్యార్థులు సమస్యల పట్ల ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. అనేకమైనటువంటి సమస్యలు మరియు స్నానపు గదులు సరిపడ %శ్రీ% లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా అక్కడ డ్రైనేజీ ప్రాబ్లం కూడా చాలా ఉందని, హాస్టల్ చుట్టుపక్కల ప్రాంతంలో అశుభ్రంగా ఉన్నటువంటి పరిస్థితి అక్కడ కనిపించిందన్నారు. నాణ్య మైన భోజనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా బాత్రూం అపరిశుభ్రంగా ఉన్నాయి అని వారు అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి డిటిడిఓ ఈ యొక్క సమస్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. సమస్యలు సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్నటువంటి ఏకైక ఆర్గనైజేషన్ ఎస్ఎఫ్ఐ కాబట్టి అధికారుల త్వరలో స్పందించి ఈ యొక్క సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కొత్త మెనూ కూడా ప్రకటించాలని వారు అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు న్యాయం చేయాలని, లేని యెడల భారత విద్యార్థి ఫెడరేషన్ నాగర్కర్నూల్ జిల్లా కమిటీ పక్షాన ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు మల్లికార్జున్ , హరిలాల్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రైతులు రైతు భీమా కోసం అప్లై చేసుకోగలరు..... వ్యవసాయ విస్తరణ అధికారులు

తెలంగాణా కెరటం :మెట్పల్లి ప్రతినిధి, జూలై 27: రైతు భీమా కోసం తేదీ 28/062024 నాటికీ రిజిస్ట్రేషన్ అయినా వారి డేటా ధరణి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖకి అందింది. కావున రైతుల వయసు 18-59(18/08/1965 నుండి 18/08/2006)సంవత్సరాల మధ్య వున్నట్టు అయితే ఆగస్ట్ 04వా తేదీ లోపు క్లస్టర్ వ్యవసాయ అధికారిని రైతు వేదికల లో కలిసి గాని, లేదా డైరెక్ట్ వ్యవసాయ కార్యాలయం లో గాని రైతు భీమా కోసం అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు...... రైతు భీమా కోసం అప్లై చేసుకునే వారు తమావేంటా 1.రైతు భీమా దరఖాస్తుఫారం , 2. పట్టా పాస్ బుక్ జిరాక్స్, 3.ఆధార్ కార్డు జిరాక్స్, 4.నామిని ఆధార్ కార్డు జిరాక్స్ని పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారిని (ఏ ఈ ఓ ) కలిసి అప్లై చేసుకోవాలని తెలిపారు మరియు రైతు భీమాలో తప్పులు, సవరణాలకు ఈ నెల 30 వరకు అవకాశం వున్నందున ఏధైనా సవరణలు ఉంటే తొందరగా చేసుకోవలసిందిఘా రైతులకు చెప్పారు

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 27): కర్ణాటక, మహారాష్ట్రలో, కురుస్తున్న భారీ వర్షాలకు నారాయణపూర్, ఆల్మట్టి డ్యాం ల నుంచి వరద నీరు పెద్ద ఎత్తున వస్తు జూరాలకు చేరుకుని జూరాల నుంచి శ్రీశైలం కు వరద నీరు భారీగా చేరుకుంటుంది. శ్రీశైలం ప్రాజెక్టు 885 అడుగులు కాగా 2005 టీఎంసీల నీటి సామర్థ్యం గల శ్రీశైలం ప్రాజెక్టుకు ఇప్పటికి వరద నీరు 864 వరకు చేరింది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో ఇన్ ఫ్లో 3,43,888 క్యూసెక్కులు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఔట్ ఫ్లో 57,300 క్యూసెక్కులు ఉన్నట్లు తెలిపారు. అటు శ్రీశైలం జలాశయానికి భారీగా చేరుకుంటున్నాయి .తుంగభద్ర జలాలు. ఇవాళ మధ్యాహ్నానికి ఇన్ ఫ్లో 4 లక్షల క్యూసెక్కులకు పైగా వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులుగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం 864 అడుగులు ఉన్నాయని చెప్పారు. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు ఉన్నట్లు వివరించారు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం 116.9200 టీఎంసీలు అని తెలిపారు.కుడి గట్టు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు వెల్లడించారు అధికారులు. ఇక అటు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఇన్ ఫ్లో 52,199 క్యూసెక్కులు ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఉన్నాయి. ప్రస్తుత నీటి మట్టం 506.60 అడుగులు ఉన్నాయి.

## ఇంజనీర్ విద్యార్థికి పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఒక్క లక్ష 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 27 కామారెడ్డి జిల్లా పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని దిండిగల్ లో గల ఇనిస్టూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో సి ఎస్ ఈని కన్వీనర్ కోటాలో సీటు సాధించిన కుమారి వైష్ణవి ని లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించి, హాస్టల్ ఫీజుకొరకు 115000/- ఆర్థిక సాయం అందజేశారు. ఆమెకు చెక్కును అందజేశారు., ఈ అమ్మాయిని పిట్లం లయన్స్ క్లబ్ దత్తత తీసుకుని ఆర్మూర్ లోని క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీ లో పోలిటెక్నిక్ 3 సంవత్సరాలు 135000/-హాస్టల్ ఫీజు చెల్లించడం జరిగింది, ఇటీవల ఈ సి ఈ టి ఎంట్రెన్స్ ఫలితాలలో 2157 ర్యాంక్ సాధించి కన్వీనర్ కోటాలో సీటు సాధించడం నిజంగా హర్షనీయం,భవిష్యత్ లో ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం లో స్థిరపడాలని లయన్ సంజీవ్ రెడ్డి తెలిపారు,ఒక పేద విద్యార్థి ఉన్నత చదువు కోసం చేయూత నిచ్చిన లయన్స్ సభ్యులను అభినందించారు, ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి వేణు గోపాల్, కోశాధికారి బాలు, సభ్యులు లయన్ రజని, లయన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు...

## సుజుకీ స్కూటర్లకు కొన్నవారికి అలర్ట్

- 4 లక్షల స్కూటర్లు రీకాల్
- ఏ మోడళ్లు ఉన్నాయంటే..




దేశీయ దిగ్గజ టూ వీలర్ తయారీ కంపెనీల్లో ఒకటైన సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా స్కూటర్లు, బైక్స్ వాడుతున్న వారికి బిగ్ అలర్ట్. ఎందుకంటే తాజాగా ఆ కంపెనీ దాదాపు 4 లక్షల స్కూటర్లు, మోటార్ సైకిళ్లను రీకాల్ చేసింది. అంటే 4 లక్షల స్కూటర్లు, బైక్స్‌లో లోపాలు ఉన్నట్లు అర్థం. మీరు కూడా సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా బైక్స్, స్కూటర్ వాడుతున్నట్లయితే రీకాల్ చేసిన మోడళ్లలో మీ బండి ఉందేమో చెక్ చేసుకోవడం మంచింది. ఆ వివరాలు తెలుసుకుందాం. సుజుకీ మోటార్ సైకిల్స్ ఇండియా తయారు చేసిన యాక్సెస్ 125 బర్గ్‌మాన్ స్ట్రీట్ , అవెనీస్ 125 మోడళ్లను రీకాల్ చేసినట్లు కంపెనీ తెలిపింది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ మానుఫాక్చరర్స్ వెబ్‌సైట్లో ఈ మేరకు రీకాల్ చేసిన మోడళ్లు, ఎందుకు రికాల్ చేసింది అనే పూర్తి వివరాలను కంపెనీ వెల్లడించింది.

## ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్..




డిపాజిట్లపై అత్యధిక వడ్డీ. ప్రైవేట్ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు అయిన బ్యాంక్ కొన్ని ఎంపిక చేసిన టెన్యూర్లపై 20 బేసిస్ పాయింట్ల మేర ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచిన సంగతి తెలిసిందే. ఈ వారం ప్రారంభంలోనే పెంచుతున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా అత్యధిక వడ్డీ రేటు ఆఫర్ చేస్తూ ఎస్‌బీఐ అమృత్ వృష్టి అనే పథకం లాంఛ్ చేసింది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా అధిక వడ్డీ రేటుతో కూడిన బీఓబీ మాన్సూన్ ధమాకా డిపాజిట్ స్కీమ్ ప్రవేశపెట్టింది. ఇతర ప్రముఖ దిగ్గజ బ్యాంకులు కొన్ని కూడా గత నెల్లోనే వడ్డీ రేట్లను సవరించడం జరిగింది. ఇప్పుడు ఈ బ్యాంకుల్లో డిపాజిట్ వడ్డీ రేట్లను పోల్చుకొని చూద్దాం. వడ్డీ రేట్లను పెంచిన తర్వాత.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 55 నెలలు లేదా నాలుగేళ్ల 7 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.40 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.90 శాతం వడ్డీ అందుతుంది. జులై 24 నుంచి ఇది అందుబాటులోకి వచ్చింది. ఎస్‌బీఐ కొత్త స్కీమ్ అమృత్ వృష్టిని 444 రోజుల టెన్యూర్‌తో ప్రవేశపెట్టింది. దీని కింద రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ వస్తుంది. ఈ స్కీం జులై 15 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుంది. ఐసీఐసీఐ బ్యాంకులో 15 నుంచి 18 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.20 శాతం, సీనియర్లకు 7.75 శాతం వడ్డీ అందుతుంది. జులై 25 నుంచే ఇవి అందుబాటులోకి వచ్చాయి. యాక్సిస్ బ్యాంకులో చూస్తే 17-18 నెలల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.20 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. జులై 1 నుంచే ఇవి అందుబాటులోకి వచ్చాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 400 రోజుల ప్రత్యేక డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ వస్తుంది. జూన్ 10 నుంచి ఇది అమల్లో ఉంది. బ్యాంక్ ఆఫ్ బరోడాలో 399 రోజుల మాన్సూన్ స్పెషల్ డిపాజిట్‌పై అత్యధికంగా వరుసగా 7.25 శాతం, 7.75 శాతం వడ్డీ అందుతుంది. జులై 15 నుంచి ఇది వర్తిస్తుంది.

## భారీగా తగ్గిన ఐఫోన్ల ధరలు..

ఐఫోన్ లవర్స్‌కి అదిరిపోయే శుభవార్త. ఐఫోన్ కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తున్న వారికి ఇప్పుడు భారాగీ డబ్బులు ఆదా కానున్నాయి. ఎందుకంటే ఐఫోన్ల ధరలను తగ్గించినట్లు తయారీ సంస్థ యాపిల్ ప్రకటించింది. భారత్‌లో ఐఫోన్ ధరలు రూ.300 నుంచి రూ.6 వేల వరకు తగ్గించినట్లు ఆ సంస్థ తెలిపింది. మొబైల్ ఫోన్లపై దిగుమతి సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ 2024-25లో ప్రకటించిన సంగతి తెలిసిందే. అధిక ధరలు గల ఫోన్లపై ఇంపోర్ట్ డ్యూటీని కేంద్రం 20 శాతం నుంచి 15 శాతానికి తగ్గించింది. ఫోన్ల ధరలను తగ్గించేందుకు ప్రధాన కారణంగా దిగుమతి సుంకాన్ని తగ్గించడమేనని యాపిల్ సంస్థ తెలిపింది యాపిల్ ప్రకటించిన కొత్త ధరల ప్రకారం.. మన దేశానికి దిగుమతి అవుతున్న ఐఫోన్ ప్రో మోడళ్ల రేట్లు రూ. 5100 నుంచి రూ.6 వేల వరకు దిగివచ్చాయి. ఇప్పటి వరకు యాపి ఐఫోన్ 15 ప్రో ధర రూ. లక్షా 34 వేల 900గా ఉంది. అలాగే ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ ప్రారంభ ధర రూ. లక్షా 59 వేల 900 గా ఉంది. అయితే, ధరల తగ్గింపు తర్వాత.. ఐఫోన్ 15 ప్రో మోడల్ 128 జీబీ వెర్షన్ ధర రూ. 1 లక్షా 29 వేల 800 లకే లభిస్తోంది. అంటే రూ. 5100 వరకు తగ్గింది. ఇంతకు ముందు ధరతో పోలిస్తే ప్రస్తుత ధర 3.7 శాతం మేర దిగివచ్చింది. ఇక ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ 128 జీబీ వెర్షన్ ఫోన్ల ధర రూ. 1,59,900 నుంచి రూ. 1,54,900 లకు పడిపోయింది. అంటే దాదాపు 10 శాతం మేర తగ్గింది.

# రూ. 10 లక్షల ఆదాయంపై నో టాక్స్..

2024 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. పన్ను చెల్లింపు దారులు కొత్త పన్ను విధానం ఎంచుకునేందుకు సులభతరం చేస్తూ నిర్ణయాలు ప్రకటించింది. దీని కింద కొత్త పన్ను విధానంలోనే స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ. 50 వేల నుంచి రూ. 75 వేలకు పెంచింది. ఇంకా పన్ను శ్లాబుల్లో కీలక మార్పులు చేసింది. గతంలో రూ. 3-6 లక్షల వరకు టాక్స్ శ్లాబ్ ఉండగా.. దీనిని రూ. 7 లక్షల వరకు పెంచింది. అదే విధంగా రూ. 6-9 లక్షలకు ఒక శ్లాబ్ ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు చేసింది. దీంతో రూ. 6-7 లక్షలు, రూ. 9-10 లక్షల ఇన్‌కం బ్రాకెట్‌పై టాక్స్ తగ్గించుకోవచ్చు. అధిక ఆదాయంపైనా టాక్స్ తగ్గుతుంది. ఈ విధానంతో కొత్త ఆదాయపు పన్ను విధానం కింద గరిష్టంగా రూ. 7.75 లక్షల వరకు ఆదాయంపై పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇదే సమయంలో రూ. 10 లక్షల ఆదాయంపై కొత్త పన్ను విధానంలో అంతకుముందు రూ. 52,500 వరకు టాక్స్ చెల్లించాల్సి ఉండగా.. ఇప్పుడు మార్పుల తర్వాత రూ. 42,500 కు తగ్గింది. అంటే రూ. 10 వేలు ఆదా అవుతుంది. ఇక్కడే పాత పన్ను విధానం ఎంచుకుంటే రూ. 10 లక్షల ఆదాయంపై రూపాయి పన్ను చెల్లించాల్సిన అవసరం కూడా లేకుండా ప్లాన్ చేసుకోవచ్చు. అదెలాగో చూద్దాం. కొత్త పన్ను విధానంతో పోలిస్తే పాత పన్ను విధానంలో పన్ను మినహాయింపులు, తగ్గింపులకు ఆస్కారం ఉంటుంది. ఇక్కడ స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేలుగానే ఉన్నప్పటికీ.. పన్ను తగ్గించుకునేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. పన్ను మినహాయింపు కల్పించే పెట్టుబడులు ఇందుకు కారణం. ముందుగా రూ. 10 లక్షల ఆదాయంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేలు తీసేస్తే రూ. 9.50 లక్షలవుతుంది. దీనిపై పన్ను లెక్కిద్దాం. సెక్షన్ 80%ఛ%- పీపీఎఫ్, ఈపీఎఫ్, %జుూూ% సహా ఇతర టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్ల ద్వారా ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80%జ% కింద ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పన్ను తగ్గించుకోవచ్చు. ఐదేళ్ల టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు కూడా ఇందులోకి వస్తాయి. అప్పుడు రూ. 9.50 లక్షల నుంచి రూ. 1.50 లక్షలు తీసేస్తే.. రూ. 8 లక్షలవుతుంది. సెక్షన్ 80%జజణ (1దీ%) - సెక్షన్ 80%జ% కింద రూ.1.50 లక్షలు మినహాయించిన తర్వాత.. దీనికి అదనంగా %చీూ% టైర్-1 ఖాతాకు కాంట్రిబ్యూషన్ల ద్వారా ఈ సెక్షన్‌తో అదనంగా రూ. 50 వేలు పన్ను మినహాయింపు పొందొచ్చు. అప్పుడు




రూ. 50 వేలు మినహాయించిన తర్వాత ఆదాయం రూ. 7.50 లక్షలవుతుంది. హెూం లోన్ వడ్డీ- సెక్షన్ 24%దీ% ద్వారా హెూం లోన్ వడ్డీ మినహాయించుకోవచ్చు. గృహ యజమానులు ఈ సెక్షన్ కింద హెూం లోన్‌పై చెల్లించిన వడ్డీపై రూ. 2 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు. ఇది పన్ను భారాన్ని తగ్గిస్తుందని చెప్పొచ్చు. అప్పుడు రూ. 7.50 లక్షల నుంచి రూ. 2 లక్షలు తీసేస్తే రూ. 5.50 లక్షలవుతుంది. మెడికల్ ఖర్చులు- సెక్షన్ 80%ణ% కింద ఆరోగ్య బీమా ప్రీమియం ద్వారా పన్ను మినహాయింపునకు అర్హులు. మీరు, మీ లైఫ్ పార్ట్‌నర్‌కు, మీపై ఆధారపడిన పిల్లలకు హెల్త్ ఇన్సూరెన్స్ కోసం మీరు చెల్లించే ప్రీమియం మొత్తాన్ని రూ. 25 వేల వరకు తగ్గించుకోవచ్చు. మీరు లేదా మీ జీవిత భాగస్వామి సీనియర్ సిటిజెన్ అయితే అదనంగా మరో రూ. 25 వేలు మినహాయింపు పొందొచ్చు. ఇలా మీ ఆదాయం రూ. 5 లక్షల దిగువకు చేరుతుంది.

# రూ. 7 లక్షలు, 10 లక్షలు, 12 లక్షలు.. ఎంత ఆదాయం ఉంటే ఎంత టాక్స్ చెల్లించాలి

కేంద్ర ప్రభుత్వం.. ఆదాయ పన్ను చెల్లింపుదారులకు సంబంధించి ఇటీవలి బడ్జెట్‌లో రెండు కీలక ప్రకటనలు చేసింది. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకపోగా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తూ వస్తున్న కేంద్రం.. ఇప్పుడు కూడా అదే బాటలో పయనించింది. ఓల్డ్ టాక్స్ రిజిమ్‌ను యథాతథంగా ఉంచి.. కొత్త పన్ను విధానంలో కీలక మార్పులు ప్రకటించింది. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్‌ను గతంలో రూ. 50 వేలుగా ఉండగా.. రూ. 75 వేలకు పెంచింది. ఇంకా.. పన్ను శ్లాబుల్ని మార్చేసింది. దీంతో గతంతో పోలిస్తే పన్ను ఆదా కాస్త ఎక్కువ చేసుకునే వెసులుబాటు కలిగింది. కొత్త పన్ను శ్లాబుల ప్రకారం.. రూ. 6-7 లక్షలు, రూ. 9-10 లక్షల బ్రాకెట్లోని ఆదాయం ఉన్న వారికి తక్కువ పన్ను పడనుంది. ఇంకా.. అధిక ఆదాయం కలిగిన వారు కూడా పన్ను శ్లాబుల మార్పుతో పన్ను తగ్గించుకోవచ్చు. అయితే మనం ఇప్పుడు 7 లక్షలు, రూ. 10 లక్షలు, రూ. 12 లక్షలు, 20 లక్షల ఆదాయం ఉన్న వారు ఎంత పన్ను చెల్లించాలో తెలుసుకుందాం. కొత్త ఆదాయపు పన్ను విధానం ప్రకారం గతంలో రూ. 7 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి టాక్స్ చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. ఇంకా స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేలు కలుపుకొని మొత్తం రూ. 7.50 లక్షల ఆదాయంపై రూపాయి చెల్లించాల్సిన పని ఉండేది కాదు. ఇప్పుడు స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలకు పెంచగా.. రూ. 7.75 లక్షల వరకు పన్ను పడదన్నమాట. ఇది ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తుంది.సవరించిన పన్ను శ్లాబుల ప్రకారం.. ఇప్పుడు రూ. 10 లక్షల ఆదాయం ఉంటే గతంలో రూ. 50 వేల స్టాండర్డ్ డిడక్షన్‌తో అయితే పన్ను రూ. 52,500 గా ఉండేది. ఇప్పుడు అది రూ. 42,500 కు తగ్గింది. అంటే రూ. 10 లక్షల ఆదాయంపై రూ.




42,500 టాక్స్ చెల్లించాలన్నమాట. ఇక్కడ రూ. 10 వేలు ఆదా అవుతుందని చెప్పొచ్చు.

# ఆ బ్యాంకులపై RBI కొత్త రూల్స్..

దేశీయ బ్యాంకింగ్ రంగ నియంత్రణా సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలు తీసుకుంటే బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు కృషి చేస్తోంది. అలాగే ఆర్‌బీఐ మానిటరీ పాలసీలు, మార్గదర్శకాలు పాటించని బ్యాంకులపై కొరడా ఝులిపిస్తోంది. బ్యాంకులపై తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిన బ్యాంకులకు కోట్ల రూపాయలు జరిమానా విధిస్తోంది. అలాగే సరైన మూలధనం లేకపోవడం, ఆదాయ మార్గాలు లేని బ్యాంకుల లైసెన్సులు సైతం రద్దు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. అర్బన్ సహకార బ్యాంకుల పని తీరును గమనిస్తూ అవసరమైన సమయంలో నియత్రణాపరమైన పర్యవేక్షణా చేపట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. నియంత్రణాపరమైన పర్యవేక్షణ కోసం అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులపై ఆర్‌బీఐ సత్వర దిద్దుబాటు చర్యలు ప్రకటించింది. ప్రైమరీ అర్బన్ సహకార బ్యాంకుల కో తీసుకొచ్చిన ఈ కొత్త రూల్స్ ఏప్రిల్, 2025 నుంచి అమలులోకి వస్తాయని ఆర్‌బీఐ తెలిపింది. ఈ కొత్త నిబంధనలు అమలులోకి రావడం ద్వారా అర్బన్ సహకార బ్యాంకులపై పూర్తి పర్యవేక్షణ లభిస్తుందని, దివాలా తీయకుండా తగు చర్యలు తీసుకోవచ్చని ఆర్‌బీఐ వర్గాలు తెలిపాయి. సత్వర దిద్దుబాటు చర్యల వల్ల నియంత్రణపరమైన జోక్యం అవసరమైనప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగంలోకి దిగుతుంది. సహకార బ్యాంకుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేందుకు అవసరమైన దిద్దుబాటు చర్యలను చేపట్టేందుకు ఆర్‌బీఐకి అవకాశం లభిస్తుంది. దీంతో బ్యాంకులు దివాలా తీయకుండా ముందే కట్టడి చేయవచ్చని, దీంతో ఖాతాదారులు నష్టపోకుండా చూసుకోవచ్చని భావిస్తోంది. బలహీనంగా ఉన్న బ్యాంకులు, ఆర్థికపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకల స్థిని మెరుగుపరచడమే లక్ష్యంగా గతంలోనే ఆర్‌బీఐ సూపర్ వైజరీ యాక్షన్ ఫ్రేమ్‌వర్క్ ఎస్‌ఏఎఫ్ ప్రకటించింది. అయితే, మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు సూపర్ వైజరీ యాక్షన్ ఫ్రేమ్‌వర్క్ స్థానంలో కొత్త పీసీఏ సత్వర దిద్దుబాటు చర్యలు ప్రకటించింది. ఈ కొత్త పీసీఏ రూల్స్ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది.




# కుప్పకూలుతున్న బంగారం ధర

- మళ్లీ రూ.1000 మేర తగ్గిన తులం రేటు
- వారంలో రూ.5000 డౌన్
- నేటి బంగారం, వెండి ధరలు

పసిడి ప్రియులకు అదిరిపోయే శుభవార్త. దేశీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పడిపోతున్నాయి. బడ్జెట్ తర్వాతి రోజు నుంచే బంగారం ధరలు కుప్పకూలుతున్నాయి. ఈ వారం రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.5 వేలకుపైగా దిగిరావడం గమనార్హం. బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో దేశీయ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఆ తర్వాతి రోజు నుంచి సైతం భారీగానే దిగివస్తున్నాయి. ఇప్పటి వరకు ఐదు వేలకుపైగా పడిపోయాయి. బంగారం కొనేందుకు ఇదే మంచి అవకాశంగా బులియన్ మార్కెట్ వర్గాలు సూచిస్తున్నాయి. మరి హైదరాబాద్‌లో ఇవాళ జులై 27న బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. గ్లోబల్ మార్కెట్లో గోల్డ్ రేటు.. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివచ్చాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2387 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. వారం రోజుల క్రితం ఇది 2450 డాలర్లపైన ట్రేడింగ్ అయిన సంగతి తెలిసిందే. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 27.96 డాలర్ల వద్ద ఉంది. రూపాయి మారకం విలువ గరిష్ఠ స్థాయిలోనే రూ.83.758 వద్ద ట్రేడింగ్ అవుతోంది. హైదరాబాద్‌లో బంగారం ధర హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధర ఇవాళ మరింత దిగివచ్చింది. 24 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 1090 మేర పడిపోయి రూ. 68 వేల 730 వద్దకు దిగివచ్చింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు 1000 మేర పడిపోయి రూ. 63 వేలకు తులం పలుకుతోంది. ఇక ఢిల్లీలో చూస్తే 24 క్యారెట్ల పసిడి ధర ఇవాళ తులంపై రూ.1070 తగ్గి రూ. 68 వేల 880 వద్దకు దిగివచ్చింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ తులానికి రూ.1000 మేర పడిపోయి రూ. 63 వేల 150 వద్ద ట్రేడింగ్ అవుతోంది. స్థిరంగా వెండి ధర.. వరుసగా పడిపోతూ వచ్చిన వెండి ధర ఇవాళ స్థిరంగా కొనసాగుతోంది. బడ్జెట్ రోజు నుంచి



కిలో వెండి రూ.7000 మేర పడిపోయింది. ఇవాళ హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర స్థిరంగా రూ. 89 వేల వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక ఢిల్లీ మార్కెట్లో చూసుకుంటే కిలో వెండి రేటు రూ.84 వేల 500 పలుకుతోంది. పైన పేర్కొన్న బంగారం, వెండి ధరల్లో ట్యాక్సులు కలపలేదు. కొనుగోలు చేసే ముందు స్థానిక మార్కెట్లలో ధరలు తెలుసుకోవడం మంచిది.

# ‘చిన్నప్పటి నుంచీ అమెరికాలో ఉన్నా.. ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు’

అధికారిక గణాంకాల ప్రకారం.. అమెరికాలో దాదాపు 2.5 లక్షల మంది పిల్లల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లుగా ఉంది. వారిలో వేలాది మంది భారతీయ కుటుంబాలకు చెందినవారు ఉన్నారు. వారి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోకుండా, రిపబ్లికన్, డెమొక్రాట్ పార్టీల నాయకులు బ్లేమ్ గేమ్ ఆడుతున్నారు వివరాల్లోకి వెళితే, అమెరికాలోకి చిన్న వయస్సులో తల్లిదండ్రులతో కలిసి వచ్చి, అక్కడే పెరిగి, అక్కడే చదువుకుని, తాము కూడా అమెరికన్లమే అని భావించే 2.5 లక్షల మంది పిల్లలను, మీది అమెరికా కాదు, మీరు మీ స్వదేశం వెళ్లాల్సిందే అని అమెరికా చట్టాల్లోని నిబంధనలు చెబుతున్నాయి. చట్టబద్ధమైన వలసదారులు అంటే టెంపరరీ వర్క్ వీసాపై అమెరికాకు వచ్చేవారు తమతో పాటు పిల్లలను డిపెండెంట్ లుగా తీసుకువస్తారు. అక్కడే వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తారు. అయితే, అమెరికా చట్టాల ప్రకారం, ఆ పిల్లలకు 21 ఏళ్లు నిండగానే, వారికి డిపెండెంట్ హోదా ముగుస్తుంది. అంటే, వారు డిపెండెంట్లు గా అమెరికాలో నివసించడానికి అర్హత కోల్పోతారు. 21 ఏళ్లు నిండిన తర్వాత వారిని యునైటెడ్ స్టేట్స్ నుండి బహిష్కరించబడే ప్రమాదం ఉంది యూఎస్ లో ఈ సమస్యను ‘ఏజింగ్ ఔట్ ’ అంటున్నారు. ఈ పిల్లలనే ‘డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ ‘ అంటున్నారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టాలు– ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ (ఐఎన్ఏ)– పిల్లలు 21 ఏళ్లు వచ్చేసరికి, ఒకవేళ, అప్పటికీ వారి తల్లిదండ్రులు శాశ్వత నివాస హోదాను పొందకపోతే, ఆ పిల్లలు అమెరికాను విడిచిపెట్టాలని నిర్దేశిస్తున్నాయి. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఏపి) సర్వే నవంబర్ 2023 ప్రకారం, డిపెండెంట్లతో సహా 12 లక్షలకు పైగా భారతీయులు ఈబీ –1, ఈబీ –2, ఈబీ –3 వీసా కేటగిరీలలో గ్రీన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. గ్రీన్ కార్డ్ కోసం అర్హులైన చాలా మంది దశాబ్దాల తరబడి ఎదురు చూసే పరిస్థితి రావడానికి రిపబ్లికన్ లు కారణమని డెమొక్రాటిక్ పార్టీ విమర్శిస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి ఉద్దేశించిన ద్వైపాక్షిక ఒప్పందాన్ని వారు రెండుసార్లు తిరస్కరించారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్–పియరీ విమర్శించారు. ఈ డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ ను క్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని బైడెన్ అడ్మినిస్ట్రేషన్ ను సెనేటర్ అలెక్స్ పాడిల్లా నేతృత్వంలోని 43 మంది చట్టసభ సభ్యుల బృందం కోరింది. ఇదిలావుండగా, భావోద్వేగ, ఆచరణాత్మక ఇబ్బందులను ఎత్తిచూపుతూ ఈ డాక్యుమెంటెడ్ డ్రీమర్ల వ్యక్తిగత కథనాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. భారత సంతతికి చెందిన పాడ్ కాస్టర్ ద్వారకేష్ పటేల్ తన అనుభవాన్ని ఎక్స్ లో పంచుకున్నారు. తన కుటుంబం ఎదుర్కొంటున్న ఆందోళనను వివరించారు. పటేల్ 8 సంవత్సరాల వయస్సులో అతని కుటుంబం అమెరికాకు వెళ్లింది. కాని అతని తండ్రి ఇప్పటికీ హెచ్ 1 బీ వీసాపైనే ఉన్నారు. పటేల్ కు 21 ఏళ్లు వచ్చేనాటికి కూడా ఇంకా గ్రీన్ కార్డు పొందలేదు. దాంతో, పటేల్ కు ఒకవేళ హెచ్ 1 బీ వీసా రాకపోతే, అతడు భారత్ కు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కీలక భేటీకి మిత్రపక్ష నేత నితీశ్ డుమ్మా

## ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కీలక భేటీకి మిత్రపక్ష నేత నితీశ్ డుమ్మా

ప్రధాని అధ్యక్షతన శనివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి బీజేపీ నేతృత్వంలోని అధికార ఎన్డీఏ లో కీలక మిత్రపక్షమైన జేడీ యూ నేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గైర్హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఈ కీలకమైన కార్యక్రమానికి నితీష్ కుమార్ గైర్హాజరు కావడం సంచలనంగా మారింది. నితీశ్ గైర్హాజరు కావడానికి గల కారణం ఇంకా తెలియరాలేదు. కానీ, బిహార్ నుంచి నీతి ఆయోగ్ భేటీకి ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. వీరిద్దరు బిహార్ లో నితీశ్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ నేతలు. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత ప్రజా విధాన థింక్ ట్యాంక్ అయిన నీతి ఆయోగ్ సమావేశానికి బిహార్ సీఎం హోదాలో నితీశ్ కుమార్ హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి కాదని నితీశ్ కుమార్ కు చెందిన జనతాదళ్ (యునైటెడ్) నేత ఒకరు వెల్లడించారు. గతంలో కూడా పలు నీతి ఆయోగ్ సమావేశాలకు సీఎం నితీశ్ హాజరు కాలేదని, అప్పుడు కూడా బిహార్ నుంచి అప్పటి డిప్యూటీ సీఎం హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా, ఈసారి కూడా ఇద్దరు డెప్యూటీ సీఎంలు నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లారని తెలిపారు. రాష్ట్రానికి చెందిన నలుగురు సభ్యులు ఆయోగ్ లో సభ్యులుగా ఉన్నారని జేడీయూ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ తెలిపారు. ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఆశించిన స్థాయిలో సీట్లను గెలవలేకపోయింది. సొంతంగా మెజారిటీ వస్తుందని ఆశించినప్పటికీ, అది సాధ్యం కాలేదు. దాంతో, మిత్రపక్షాల మద్ధతుతో, బీజేపీ నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. బిహార్ నుంచి 12 సీట్లు గెల్చుకున్న జేడీయూ, ఆంధ్ర



ప్రదేశ్ నుంచి 16 సీట్లు గెల్చుకున్న టీడీపీ లు అధికార ఎన్డీఏ లో కీలకంగా మారాయి. ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లు మాత్రమే గెల్చుకుంది. అందువల్ల, అధికారంలో కొనసాగాలంటే జేడీయూ, టీడీపీల మద్దతు అవసరం. నితీష్ కుమార్ పదేపదే మిత్రపక్షాలను మారుస్తారనే అపఖ్యాతి ఉంది. లోక్ సభ ఎన్నికలకు ముందు జనవరిలో కాంగ్రెస్, ఆర్జేడీలతో కలిసి ఉన్న మహాకూటమి నుంచి బయటకు వెళ్లి, బీజేపీతో కలిశారు. కాగా, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు లో నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు.

.

మరోవైపు, కేంద్ర బడ్జెట్లో ఎన్డీయేతర రాష్ట్రాలను ఎన్డీయే ప్రభుత్వం విస్మరించిందని, ఆంధ్రప్రదేశ్, బిహార్ లకు అనుకూలంగా వ్యవహరించిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నీతి ఆయోగ్ సదస్సును బహిష్కరించారు. అయితే, ఈ భేటీకి హాజరైన పశ్చిమ బెంగాల్ సీఎం మమత తనకు కేవలం ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారని ఆరోపిస్తూ, సమావేశం నుంచి వెళ్లిపోయారు.

# ‘మాట్లాడనివ్వడం లేదు’.. నీతి ఆయోగ్? నుంచి మమతా బెనర్జీ వాకౌట్?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత శనివారం ప్రారంభమైన నీతి అయోగ్? 9వ గవర్నింగ్? కౌన్సిల్? సమావేశ నుంచి పశ్చిమ్? బెంగాల్? ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్? చేశారు. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదన్న కారణంతో బయటకు వచ్చేసినట్టు ఆమె చెప్పారు. “మీరు (కేంద్ర ప్రభుత్వం) రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపొద్దని చెప్పాను. నేను మాట్లాడాలనుకున్నాను కాని నా మైక్ మ్యూట్ అయింది. నన్ను ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. నా ముందున్న వారు 10–20 నిమిషాలు మాట్లాడారు,’ అని నీతి ఆయోగ్ సమావేశం నుంచి బయటకు వచ్చిన తర్వాత మమతా బెనర్జీ విలేకరులతో అన్నారు. ప్రతిపక్షాల నుంచి తాను మాత్రమే నీతి ఆయోగ్? సమావేశంలో పాల్గొన్నానని, అయినా తనను మాట్లాడనివ్వలేదని మమతా బెనర్జీ తెలిపారు. ఇది అవమానకరమని బెంగాల్ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఈ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు కొన్ని రోజుల ముందే ప్రకటించాయి. 2024 కేంద్ర బడ్జెట్?లో తమ రాష్ట్రాలకు వ్యతిరేకంగా పక్షపాతం చూపారనే ఆరోపణలపై కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కర్ణాటక సీఎం సిద్దరామయ్య, హిమాచల్?ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్?? రెడ్డి ఈ సమావేశానికి హాజరుకావడం లేదని ప్రకటించారు. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఎంకే స్టాలిన్?తో పాటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని పంజాబ్, దిల్లీ ప్రభుత్వాలు కూడా ఈ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ సమావేశానికి హాజరైన మమతా బెనర్జీ మాట్లాడుతూ ఉమ్మడి వేదికపై తమ గొంతును వినిపించాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. కానీ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదన్నారు. ఈ సమావేశానికి బిహార్? సీఎం నితీశ్? కుమార్? హాజరవ్వలేదని తెలుస్తోంది. 2047 నాటికి భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంపై నీతి ఆయోగ్? సమావేశం దృష్టి సారించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య



భాగస్వామ్య పాలన, సహకారాన్ని పెంపొందించడం, పంపిణీ యంత్రాంగాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రజల జీవన నాణ్యతను పెంచడం దీని లక్ష్యం.నీతి ఆయోగ్ అత్యున్నత సంస్థ అయిన ఈ మండలిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు. ప్రధాని మోదీ నీతి ఆయోగ్ చైర్మన్?గా ఉన్నారు. గత ఏడాది డిసెంబర్?లో జరిగిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల 3వ జాతీయ సదస్సు సిఫార్సులపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సదస్సులో తాగునీరు, పరిమాణం, నాణ్యత, విద్యుత్: నాణ్యత, సమర్థత, విశ్వసనీయతబీ ఆరోగ్యం: అందుబాటు, స్థోమత, సంరక్షణ నాణ్యతబీ పాఠశాల విద్య: ప్రాప్యత, నాణ్యత, భూమి, ఆస్తి: ప్రాప్యత, డిజిటలైజేషన్, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వంటి ఐదు కీలక అంశాలపై సిఫార్సులు చేశారు.

స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు విజన్ డాక్యుమెంట్?ను సిద్ధం చేస్తున్నారు. 2023లో నీతి ఆయోగ్ 10 సెక్టోరల్ థీమాటిక్ విజన్లను వికసిత్ భారత్ ఏ2047 కోసం ఉమ్మడి విజన్?గా క్రోడీకరించే బాధ్యతను అప్పగించింది. ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలనతో సహా అభివృద్ధి వివిధ అంశాలను ఈ విజన్ కలిగి ఉంది.

# ఆగస్ట్?లో ఉక్రెయిన్?కి మోదీ- యుద్ధవిచ్చిన్న దేశంలో తొలి పర్యటన!

యుద్ధవిచ్చిన్న దేశమైన ఉక్రెయిన్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నట్టు సమాచారం. ఆగస్ట్? 23న ఆయన ఉక్రెయిన్?కి వెళ్లనున్నట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2022లో ఉక్రెయిన్?పై రష్యా దండయాత్ర మొదలైనప్పటి నుంచి మోదీ ఆ దేశానికి వెళుకుండటం ఇదే తొలిసారి! ఇటలీలో జరిగిన జీ7 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ– ఉక్రెయిన్? అధ్యక్షుడు జెలెన్?స్కీలు కలుసుకున్న కొన్ని రోజులకే ఈ వార్త బయటకు రావడం గమనార్హం. పైగా మోదీ ఇటీవలే రష్యా వెళ్లి, ఆ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్? పుతిన్?ని కలిసిన విషయం తెలిసిందే. 2024 లోక్?సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఉక్రెయిన్? అధ్యక్షుడు జెలెన్?స్కీ మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉక్రెయిన్?లో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని మోదీ అంగీకరించినట్టు, త్వరలో ఉక్రెయిన్కి వెళ్లనున్నట్టు సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. భారత్?కు రష్యా చిరకాల మిత్రదేశం. కానీ రష్యా– ఉక్రెయిన్? యుద్ధాన్ని మోదీ వ్యతిరేకిస్తూ వచ్చారు. 2022 సెప్టెంబర్?లో పుతిన్?తో జరిపిన ద్వైపాక్షిక చర్చల సమయంలోనూ ఉక్రెయిన్? విషయాన్ని ప్రస్తావించారు. ఇది యుద్ధం చేయాల్సిన సమయం కాదని పుతిన్?కి చెప్పారు. యుద్ధాన్ని ముగించాలని పిలుపునిచ్చారు. మోదీ చర్యల పట్ల అప్పట్లో ప్రపంచ దేశాధినేతల నుంచి ప్రశంసలు



లభించాయి. ఇక ఉక్రెయిన్? అధ్యక్షుడు జెలెన్?స్కీతోనూ మోదీ ఎప్పటికప్పుడు టచ్?లో ఉంటున్నారు. ఈ ఏడాది మార్చ్?లో జెలెన్?స్కీతో ఆయన ఫోన్?లో సంభాషించారు. భారత్?– ఉక్రెయిన్? భాగస్వామ్యం బలోపేతానికి చర్చలు జరిపారు. తాము యుద్ధానికి వ్యతిరేకమని, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రతిపాదించారు. ఇందుకోసం ఏం చేయడానికైనా, ఏ విధంగా సాయపడటానికైనా సిద్ధమని మోదీ అన్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి భారత ప్రభుత్వం ఒకటే వైఖరిని అవలంభించింది. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, యుద్ధాన్ని ఆపేయాలని రష్యాకు విజ్ఞప్తి చేస్తూ వచ్చింది. రష్యా ఆక్రమణలను భరించలేక నాటో చేరాలని ఉక్రెయిన్? నిర్ణయించుకుంది. ఈ పరిణామాల మధ్య 2022 ఫిబ్రవరిలో, దేశ భద్రత పేరుతో ఉక్రెయిన్?పై రష్యా యుద్ధాన్ని ప్రకటించింది. సరిహద్దును దాటుకుని వెళ్లిన రష్యా సైనికులు, ఉక్రెయిన్?లో విధ్వంసం సృష్టించారు. వాస్తవానికి రష్యా చాలా బలమైన దేశం. ఉక్రెయిన్?పై సునాయాసంగా ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందని భావించింది. కానీ రష్యా దాడిని ఉక్రెయిన్ అనూహ్య రీతిలో ప్రతిఘటించింది. శక్తికి మించి పోరాటం చేస్తూ వస్తోంది. కానీ రెండేళ్లు గడిచినా రష్యా ఉక్రెయిన్? యుద్ధానికి ముగింపు పడకపోవడం సర్వత్రా ఆందోళనకు గురుచేస్తోంది. యుద్ధానికి పరిష్కారం ఏంటి? అన్నది అంతుచిక్కడం లేదు.

# బెంగళూరు లో నేటి వాతావరణం

బెంగళూరు లో నేడు కనిష్ట ఉష్ణోగ్రత 20.72 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు అయింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం ఆకాశంలో మేఘాలు ఉంటాయి.. గరిష్ట ఉష్ణోగ్రత 25.16 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉంది. బెంగళూరు లో రేపటి కనిష్ట ఉష్ణోగ్రత 19.71 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు అయ్యే అవకాశం ఉంది. అలాగే గరిష్ట ఉష్ణోగ్రత 27.33 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుందని అంచనా.

నేటి ఉదయం సాపేక్ష తేమ 64% గా నమోదు అయింది.ఈరోజు సూర్యోదయం 06:03:59 గంటలకు అయ్యింది. మరియు సూర్యాస్తమయం 18:47:58 గంటలకు ఉంటుంది. బెంగళూరు లో ఈవారం వాతావరణం అంచనాలు. ఆదివారం : గరిష్ట ఉష్ణోగ్రత 27.33 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 19.71 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యే అవకాశం ఉంది. ఆకాశంలో మేఘాలు ఉంటాయి. సోమవారం : గరిష్ట ఉష్ణోగ్రత 26.99 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 19.66 డిగ్రీల సెల్సియస్ ఉండొచ్చు. మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. మంగళవారం : గరిష్ట ఉష్ణోగ్రత 24.45 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 20.3 డిగ్రీల సెల్సియస్ ఉండొచ్చు. మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. బుధవారం : గరిష్ట ఉష్ణోగ్రత 27.53 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 20.35 డిగ్రీల సెల్సియస్ ఉండొచ్చు. ఆకాశంలో మేఘాలు ఉంటాయి. గురువారం : గరిష్ట ఉష్ణోగ్రత 27.47 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 19.77 డిగ్రీల సెల్సియస్ ఉండొచ్చు. మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. శుక్రవారం : గరిష్ట ఉష్ణోగ్రత 28.14 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 19.3 డిగ్రీల సెల్సియస్ ఉండొచ్చు. ఆకాశంలో మేఘాలు ఉంటాయి. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ లేక దేశంలోని ఏ ఇతర ప్రాంతాల్లోనైనా మీరు ప్రయాణం చేయాలన్న ఆలోచనలో ఉంటే ముందుగా భారతదేశంలోని ప్రధాన నగరాల వాతావరణ పరిస్థితిని ఇక్కడ తెలుసుకోండి. చెన్నై: కనిష్ఠ ఉష్ణోగ్రత 29.48 నమోదైంది. గరిష్ట ఉష్ణోగ్రత 35.83 ఉండవచ్చు. మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. హైదరాబాద్: కనిష్ఠ ఉష్ణోగ్రత 23.5 నమోదైంది. గరిష్ట ఉష్ణోగ్రత 27.04 ఉండవచ్చు. మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. బెంగళూరు: కనిష్ఠ ఉష్ణోగ్రత 20.72 నమోదైంది. గరిష్ట ఉష్ణోగ్రత 27.57 ఉండవచ్చు. ఆకాశంలో మేఘాలు ఉంటాయి. ముంబై: కనిష్ఠ ఉష్ణోగ్రత 26.99 నమోదైంది. గరిష్ట ఉష్ణోగ్రత 28.6 ఉండవచ్చు. మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. రోజువారీ కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి, మీరు సురక్షితంగా ఉండడానికి వాతావరణ సూచనలు, అంచనాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. హైదరాబాద్ వాతావరణం తెలుసుకోవాలనుకుంటే ఈ పేజీలో మరింత సమాచారం లభిస్తుంది. మీరు ఆరుబయట కార్యకలాపాలకు సిద్ధం అవుతున్నా, పనికి వెళుతున్నా లేదా విశ్రాంతి తీసుకుంటున్నా, వాతావరణం ఎలా ఉండబోతోందనే సమాచారం మీ వద్ద ఉంటే, మీరు మీ సమయాన్ని ఉత్తమంగా ఉపయోగించుకోవచ్చు.

# ముంబై లో నేటి వాతావరణం



ముంబై లో నేడు కనిష్ట ఉష్ణోగ్రత 26.99 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు అయింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది.. గరిష్ట ఉష్ణోగ్రత 28.28 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉంది. ముంబై లో రేపటి కనిష్ట ఉష్ణోగ్రత 26.48 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు అయ్యే అవకాశం ఉంది. అలాగే గరిష్ట ఉష్ణోగ్రత 28.37 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుందని అంచనా.

# ఆరోగ్యం

## విటమిన్ డి లోపిస్తే కరోనా రిస్క్ ఎక్కువ..!!

కంటికి కనిపించని కరోనా వైరస్ ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలకు కంటి మీద కునుకు ఉంచడం లేదు. అసలు కరోనా పేరు వింటేనే ప్రజలు వణికిపోతున్నారు. అంతలా ఈ మహమ్మారి విశ్వరూపం చూపిస్తోంది. ఈ ప్రాణాంతక వైరస్‌కు వ్యాక్సిన్ లేకపోవడంతో.. దీనిని కట్టడి చేసేందుకు ప్రపంచదేశాలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినప్పటికీ కరోనా జోరు మాత్రం తగ్గడం లేదు. అయితే కరోనా నుంచి రక్షించడంలో రోగనిరోధక శక్తి కీలక పాత్ర పోషిస్తోంది. ఇక రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి కరోనా సోకే అవకాశాలు ఎక్కువ. అలాంటివారు ఈ మహమ్మారి నుంచి కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతుంది. అందుకే నిపుణులు ఎప్పటికప్పుడు రోగనిరోధక శక్తి పెంచుకోవాలని సూచిస్తున్నారు.



ఆసక్తికర విషయం ఏంటంటే.. శరీరంలో విటమిన్ డి లోపించడం వల్ల రోగనిరోధక శక్తి బలహీనపడుతుందని అంటున్నారు నిపుణులు. తద్వారా కరోనా బారిన పడే అవకాశాలు ఉన్నాయి. కనుక ప్రతి ఒక్కరూ విటమిన్ డి తగినంత అందేలా చూసుకోవాలి. సూర్యరశ్మిలో ఉంటే విటమిన్ డి అందుతుందని మనకు తెలుసు. అయితే పలు ఆహారాల ద్వారా కూడా విటమిన్ డి పెంచుకోవచ్చు. పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, పన్నీర్.. అన్నింటిలోనూ విటమిన్ డీ పుష్కలంగా ఉంటుంది. రొయ్యలలో అధికంగా ఒమేగా – 3 ఫ్యాటీయాసిడ్లతో పాటు విటమిన్ డి కూడా పుష్కలంగా ఉంటుంది. సాల్మన్, ట్యూన్న ఫిష్ లాంటి చేపల్లో విటమిన్ డీ ఉంటుంది. అలాగే గుడ్లు శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలను అందించడంతో పాలు విటమిన్ డి కూడా లభిస్తుంది. కాబట్టి, ఈ ఆహార పదార్థాలను మీ డైలీ డైట్‌లో చేర్చుకోమని నిపుణులు చెబుతున్నారు.

## మసాబా మార్క్ జ్యూస్!

కాకరకాయ అనగానే ముఖం చేదుగా పెడతారు కానీ దాంతో ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. దానికి కాస్త కీరదోసను కూడా కలిపి జ్యూస్‌లా తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుతుందంటున్నారు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మసాబా గుప్తా. ఆరోగ్యకరమైన కాకరకాయ, దోసకాయ జ్యూస్ తయారీ, ఉపయోగాలను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. కరోనా విజృంభిస్తున్న ఈ సమయంలో 'ఇమ్యూనిటీ' పెంచుకోవాలని అందరూ చెబుతున్నారు. అలాంటి ఒక జ్యూస్ ఇది. దీన్ని ఎలా చేయాలంటే... కాకరకాయ, కీరదోసలను చిన్న చిన్న ముక్కలుగా తరిగి, జార్‌లో వేసి, గ్లాసు నీళ్లు పోయాలి. అందులో ఒక నిమ్మకాయ కూడా వేసి మిక్సీలో గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత జ్యూస్‌ను వడపోసి తాగాలి. కాకరకాయ, కీరదోసకాయ జ్యూస్‌తో పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాకర రసం రక్తపోటును తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సరిపడా ఉంచుతుంది. మెదడు, కణజాలం ఆరోగ్యాన్ని కాపాడుతుందని పరిశోధనల్లో వెల్లడైంది. కాకరలో ఉండే ప్రొ విటమిన్‌ను శరీరం ఏ విటమిన్‌గా మారుస్తుంది. ఇది కంటి



చూపు, చర్మ ఆరోగ్యానికి సహాయపడుతుంది. కీరదోసలో కూడా విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. శరీరంలో మోతాదుకు మించి ఉన్న నీటిని, విషపదార్థాలను కీరదోస తొలగిస్తుంది. చర్మం, జుట్టు పోషణకు ఉపయోగపడుతుంది. కీరదోసకాయలో పీచు, పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండడం వల్ల రక్తపోటు స్థాయిలను నియంత్రిస్తుంది. అంతేకాదు పొట్టలో వేడిని విడుదల చేయడం ద్వారా నోటి దుర్వాసనకు కారణమయ్యే చెడు బ్యాక్టీరియాను నిర్మూలిస్తుంది.

## ఈ టీ తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది...

కరోనా సమయంలో ప్రతి ఒక్కరు రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచిస్తున్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం వలన శరీరం కరోనా వైరస్ తో సమర్ధవంతంగా పోరాటం చేస్తుంది. ఫలితంగా కరోనా బారిన పడకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు. అయితే, రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. అందులో కొన్ని రకాల టీలు కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వాటిల్లో ఒకటి ఈ దవా చాయ్. ఇందులో ఆయుర్వేద వైద్యంలో ఎక్కువగా ఉపయోగించే అశ్వగంధి, శతావరి, నేలవాము, నేల ఉసిరి, తిప్పతీగ,



పచ్చి పసుపు, శొంఠి, మిరియాలు, లవంగాలు, యాలకలు వంటి మొత్తం 24 రకాల వనమూలికలతో ఈ చాయ్ ని తయారు చేస్తారు. ఈ చాయ్ లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. ఫలితంగా ఈ టీ రోజు రెండు కప్పులు తీసుకుంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేద వైద్య నిపుణుడు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## హెూంమేడ్ దగ్గు, జలుబు సిరప్!

సాధారణంగా జలుబు, దగ్గు వస్తే తగ్గిపోతదిలే అని పనులు చేసుకుంటూ వెళ్లిపోతాం. కరోనా నేపథ్యంలో అంత నిర్లక్ష్యంగా ఉంటే క్వారెంటైన్‌కు తరలిస్తారు. అలా అని మెడిసిన వేసుకొని తగ్గించుకోవాల్సిన అవసరం అంత కన్నా లేదు. ఇంట్లోనే, కిచెన్‌లో దొరికే కొన్ని ఇంగ్రిడియంట్స్‌తోనే ఔషధం తయారు చేసుకోవచ్చు. మరి అవేంటో, ఎలా చేసుకోవాలో చూసేద్దాం. ముందుగా ఒక పాన్ తీసుకొని, అందులో ఒక కప్పు నీరు పోసి మరిగించంచాలి. నీరు వేడెక్కిన తర్వాత ఐదు వాము ఆకులు వేయాలి. ఇందులోనే చిటికెడు పసుపు వేసుకోవాలి. ఆ తర్వాత ఆరు తులసి ఆకులు కూడా వేయాలి. ఈ మిశ్రమాన్ని 8 నిమిషాల పాటు ఉడికించాలి. సువాసన వచ్చేంత వరకు మిశ్రమాన్ని మరగనివ్వాలి. తర్వాత పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. తర్వాత వేరే బౌల్‌లోకి మార్చుకోవాలి. ఇప్పుడు అల్లం రసం, నిమ్మరసం, తేనె జోడించి పదార్థాలన్నీ బాగా కలపాలి. ఈ సిరప్ గోరువెచ్చగా ఉన్నప్పుడు ఒక కప్పులోకి తీసుకొని సేవిస్తే రోగాలన్నీ మటుమాయం అయిపోతాయి.

## కళ్ల మంటలు తగ్గేదెలా?

శరీరంలోని ప్రతి కణంలోనూ తగినంతగా తేమ ఉండాలి. అప్పుడే అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉండి, సక్రమంగా పనిచేస్తాయి. దీనికోసం రోజూ సరిపడా నీటిని తాగాలి. ప్రస్తుత అవసరాల దృష్ట్యా చాలామంది ఇంటి నుంచే విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీంతో అధిక సమయం కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లపై పనిచేస్తున్నారు. వీటిని ఎక్కువగా వాడటంవల్ల కంటిపై తీవ్రమైన ప్రభావం పడుతోంది. దాంతో కళ్లలో తేమ తగ్గి పొడిబారే సమస్య ఎదురవుతోంది. ఆ తర్వాత కళ్లమంటలూ, దురదలు కూడా వస్తాయి. పొడిబారినప్పుడు: మంచినీటిలో శుభ్రంగా కడిగిన గుప్పెడు గులాబీ రేకలను తీసుకోవాలి. కప్పు నీటిని మరిగించి చివర్లో ఈ గులాబీ రేకలు వేసి పొయ్యి మీద నుంచి దించి చల్లారనివ్వాలి. ఆరేడుగంటల తరువాత ఈ ద్రావణాన్ని వడకట్టి పొడి సీసాలో పోసి భద్రపరుచుకోవాలి. రెండుపూటలా ఇందులో దూది ముంచి కళ్లపై



అదిమిపెట్టి అయిదు నిమిషాలపాటు ఉంచాలి. ఇలా చేయడం వల్ల కళ్లమంటలు, పొడిబారే సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. రాత్రిపూట నిద్రపోయే ముందు స్వచ్ఛమైన నేతిని లేదా ఆముదాన్ని కంటిరెప్పలపై రాసి మృదువుగా మర్దనా చేసుకోవాలి. ఇలాచేస్తే కంటినిండా నిద్ర పడుతుంది. ఉదయం కళ్లను శుభ్రపరుచుకుంటే చాలు. అలాగే చెంచాడు త్రిఫల చూర్ణాన్ని కప్పు నీటిలో వేసి మరిగించి చల్లార్చాలి. దీన్ని దళసరి వస్త్రంలో వడకట్టి, ఆ వచ్చిన నీటితో కళ్లను కడుక్కోవాలి. కంప్యూటర్ స్క్రీన్‌వైపు తదేకంగా చూడకుండా మధ్యలో కళ్లు ఆర్పుతూ ఉండాలి. ప్రతి గంటకు అయిదు నిమిషాలపాటు పనిలో విరామం తీసుకుని కళ్లు మూసుకోవాలి. చల్లని నీటితో కళ్లను శుభ్రం చేసుకుంటూ ఉండాలి. కళు మూసుకొని రెప్పలపై చేతులుంచి మృదువుగా ఒత్తాలి. అలాగే ప్రతి గంటకూ గ్లాసు నీళ్లు తాగాలి. రోజులో రెండుసార్లు గోరువెచ్చని నీటిలో శుభ్రమైన పల్చని వస్త్రాన్ని ముంచి రెండు నిమిషాలపాటు కంటిపై కాపడంలా పెడుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల కంటిపై ఒత్తిడి తగ్గుతుంది.

## ఈ చిట్కాలు పాటించండి

ఇప్పటి పిల్లల తిండి మారిపోయింది. ఐదేండ్లకే వాళ్లు నూడిల్సూ, పిజ్జాలు అంటున్నారు. రోజూ వేపుళ్లూ, బేకరీ పదార్థాలు లేనిదే ముద్ద దిగదని మారం చేస్తున్నారు. ఇదేమంత మంచి అలవాటు కాదని అందరికీ తెలుసు. కానీ ఏం చేస్తాం! గారాల పిల్లలు కదా! కాకపోతే ఆ పనికిమాలిన తిండి తిని వారు లావైపోతున్నారనీ, డయాబెటిస్ వంటి రోగాలకు సిద్ధపడుతున్నారనీ తెగ బాధపడిపోతుంటాం. పిల్లలతో మంచి పోషకాహారాన్ని తినిపించే చిట్కా ఒకటి కనుక్కొన్నామని చెబుతున్నారు పరిశోధకులు. అదేమిటో మీరే చూడండి...

పిల్లలకి ఇష్టమైన ఆహారాన్ని అందిస్తూనే, వాటిలో ఉడికించిన కూరగాయల ముక్కలు కలిపితే ఎలా ఉంటుంది అన్న ఆలోచన వచ్చింది నిపుణులకి. అయితే ఇలా చేయడం వల్ల పిల్లలు ఆహారం రుచి మారిపోతుందనీ, పిల్లలు ఆ కాస్త ఆహారాన్ని కూడా తినరని కొందరు వాదించారు. దాంతో ఈ చిట్కా పిల్లల మీద ఏ మేరకు పనిచేస్తుందో తెలుసుకోవాలనుకున్నారు. 39 మంది పిల్లలకి మూడు రోజులపాటు వారికి ఇష్టమైన ఆహారంలో కాయగూరలను ఉడికించి అందించారు. ఈ పిల్లలంతా కూడా 3 నుంచి 6 ఏండ్ల లోపువారే. వీరికి ఇష్టమైన బ్రెడ్డు, పాస్తా, చికెన్ నూడుల్స్ లాంటి పదార్థాలలో కూరగాయలను కలిపి ఇచ్చారు. ఆశ్చర్యంగా పిల్లలు ఎలాంటి తేడా లేకుండా ఎప్పటిలాగే శుభ్రంగా ఆ పదార్థాలని తినేశారు. ఇలా పిల్లలకి ఇష్టమైన ఆహారంలో ఉడికిన కూరలను కలపడం వల్ల, వారి రోజువారీ ఆహారంలో కూరగాయల శాతం రెట్టింపు అయ్యిందట. అంతేకాదు! ఇలా కూరగాయలు తినడం వల్ల వాళ్లు చిరుతిళ్ల జోలికి పోవడం కూడా తగ్గిపోయిందట. పిల్లలు కేవలం కాలరీలు మాత్రమే అందించే తిండి తింటున్నారు అని వాపోయేకంటే ఇలాంటి చిట్కాలు పాటించమని సూచిస్తున్నారు నిపుణులు. వారికి స్నాక్స్‌తో పాటుగా కూరగాయల ముక్కలు పెట్టడం, ఇష్టమైన ఆహారంలో కూరలు వేయడం, ఉడికించిన కూరలతోనే రుచికరమైన పదార్థాలు వండే ప్రయత్నం చేయడం... లాంటి ఉపాయాలతో ఎలాగొలా పిల్లలకి తగినన్ని కూరలు అందేలా చూడమని హెచ్చరిస్తున్నారు.



## చిలకడ దుంప ఇమ్యూనిటీ పెంచి కరోనాకు చెక్ పెడుతుందా?



మనలో చాలా మందికి చిలకడ దుంప గురించి తెలుసు. కొంతమంది ఉడికించుకొని తింటే కొంతమంది కాల్చి తింటారు. అలాగే కూరగా చేసుకొని కూడా తింటూ ఉంటారు. అంతేకాకుండా పులుసులో కూడా వేస్తారు. చిలకడ దుంపలో పోషకాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కొంతమంది తినటానికి ఇష్టపడరు. ఇది చదివితే తప్పనిసరిగా చిలకడ దుంప తింటారు. అయితే ఇప్పుడు ఉన్న పరిస్థితిలో అంటే కరోనా విజృభిస్తున్న సమయంలో చిలకడ దుంప తినమని నిపుణులు చెప్పుతున్నారు. చిలగడ దుంపలు మన శరీరానికి అవసరమైన మినరల్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి.

ఇవి తెల్ల రక్త కణాల ఉత్పత్తిలో సహాయపడతాయి.తద్వారా కరోనా వంటి అనేక వైరస్‌లతో పోరాడే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.అంతేకాకుండా చిలకడ దుంపలో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇక సూర్యరశ్మి నుంచి వచ్చే విటమిన్ డి.చిలగడ దుంప ద్వారా కూడా పొందొచ్చు.ఇందులో విటమిన్ డి పుష్కలంగా ఉండడం వల్ల.అనేక జబ్బుల నుంచి రక్షించడంతో పాటు బలమైన ఎముకలను కూడా ప్రోత్సహిస్తుంది. మరియు క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించే యాంటీ ఆక్సిడెంట్లు కూడా చిలగడ దుంపల్లో ఉంటాయి. కాబట్టి చిలకడ దుంపను వారంలో మూడు సార్లు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెప్పుతున్నారు.

## చర్మసౌందర్యం కోసం 'నయాసినమైడ్!



చర్మ సౌందర్యం, ఆరోగ్యం కోసం సి విటమిన్ తీసుకోవాలని వింటూ ఉంటాం. కానీ అంతకుమించి ఉపయోగకరమైన మరో విటమిన్ గురించిన సమాచారం ఇప్పుడు సౌందర్య ప్రపంచంలో వెలుగులోకి వచ్చింది. అదే 'నియాసినమైడ్'. దీని అసలు రూపం విటమిన్ బి3! చర్మానికి ఇది చేసే మేలు ఏమిటంటే... చర్మం అడుగున కొల్లాజెన్ కణజాలం ఉత్పత్తిని వృద్ధి చేయడం ద్వారా చర్మం తనంతట తాను మరమ్మతు చేసుకునే స్వభావాన్ని పెంచే గుణం 'నియాసినమైడ్ (విటమిన్ బి3)'కు ఉంది. కాబట్టి చర్మ సౌందర్య చికిత్సలో ఈ విటమిన్‌ను జోడించడం ఎంతో అవసరం. అయితే అంతకన్నా ముందుగా నయాసినమైడ్ గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం.

నీటిలో కరిగిపోయే తత్వం ఉన్న నియాసినమైడ్ చర్మ రంధ్రాలు కుంచించుకుపోయేలా చేసి, ముడతలు, సన్నని గీతలను తొలగిస్తుంది. అలాగే చర్మం నిర్జీవంగా మారకుండా నియంత్రిస్తుంది. పిగ్మెంటేషన్‌ను తొలగిస్తుంది. మన శరీరంలో జీవక్రియలు పెరగడానికి ఈ విటమిన్ ఎంతో అవసరం కూడా! అయితే నియాసినమైడ్‌ను మన శరీరం తనంతట తాను సరిపడా తయారు చేసుకోలేదు కాబట్టి బయట నుంచి ఈ విటమిన్ అందేలా చూసుకోవాలి.

విటమిన్ బి3తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎనిమిది వారాలు క్రమం తప్పకుండా ఈ విటమిన్ తీసుకుంటే చర్మం బిగుతుగా మారుతుంది. ముడతలు మాయమవుతాయి. మొటిమలకు కారణమయ్యే చర్మపు జిడ్డును నియంత్రించే గుణం కూడా దీని సొంతం. అదే విధంగా విటమిన్ బి3ని సోయా, గ్లిజరిన్, కోజిక్ యాసిడ్‌లతో కలిపి తీసుకుంటే రెట్టింపు ఫలితాలు పొందే వీలుంది. కాబట్టి నియాసినమైడ్‌ను క్రీమ్‌లు, సీరమ్, సన్‌స్క్రీన్ రూపంలో వాడవచ్చు. విటమిన్ బి3తో తయారైన సౌందర్య సాధనాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించవచ్చు. అయితే సున్నితమైన చర్మం కలిగిన వారు కొంత అప్రమత్తంగా ఉండాలి. పొడిచర్మం కలిగిన వారు నియాసినమైడ్ రాసుకుంటే చర్మం తేమగా మారి, మాయిశ్చరైజర్లు, సీరమ్‌లు తేలికగా చర్మంలోకి ఇంకుతాయి. సౌందర్య ప్రపంచంలోకి సరికొత్తగా వచ్చిన ఈ పదం ప్రస్తుతం ఒక ట్రెండ్‌గా మారింది.

## గుమ్మడికాయ గింజలతో ఎన్ని ప్రయోజనాలో తెలుసా??



సాధారణంగా చాలా మంది గుమ్మడికాయతో వంటలు వండుకుంటారు. కానీ, అందులో ఉండే గింజలు మాత్రం పారేస్తుంటారు. అదే మీరు చేసే పొరపాటు. గుమ్మడికాయలో అద్భుత ఔషధాలున్నట్టే.. అందులో ఉండే గింజల్లోనూ ఔషధగుణాలు ఉన్నాయి. మరి ఈ గుమ్మడి గింజలు మనకు ఏ విధంగా ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. గుమ్మడి గింజలు రక్తంలోని గ్లూకోజ్‌ను బాగా తగ్గిస్తుంది. అందుకే డయాబెటీస్ రాకుండా ఉండేందుకు, డయాబెటీస్ ఉన్నవారు ఈ గింజలు తీసుకుంటే చాలా మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ గింజల్లో ఫైబర్ ఉంటుంది. అది బరువు పెరుగుదలను కంట్రోల్ చేస్తుంది.

కాలరీలు తక్కువా, బెనిఫిట్స్ ఎక్కువా ఉన్న ఈ గింజలు కొన్ని తిన్నా చాలు పొట్ట నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు. గుమ్మడి గింజల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ తో పోరాడి.. వాటిని కంట్రోల్ చేస్తాయి. అలాగే గుమ్మడి గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల ఎముకలు పటిష్టంగా తయారవుతాయి.

అదేవిధంగా, మూత్రపిండాల్లో రాళ్ళు ఏర్పడకుండా అడ్డుకోవడంలో గుమ్మడికాయ గింజలు అద్భుతంగా సహాయపడుతుంది. అలాగే కిడ్నీలో ఏర్పడ్డ రాళ్ళను సహజంగానే కరిగించడానికి కూడా గుమ్మడి గింజలు సహాయపడతాయి. గుమ్మడి గింజలు గుండె ఆరోగ్యానికీ, ఊబకాయం రాకుండా ఉండటానికీ కూడా హెల్ప్ చేస్తాయి. ఇలా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న ఈ గుమ్మడి గింజలు ఎలా తినాలి అన్న సందేహం చాలా మందికి ఉంటుంది. అయితే వాటిని పచ్చిగా ఉన్నవే తినవచ్చు. లేదా వేపుకొని సాయంత్రం వేళ స్నాక్స్‌లా తినవచ్చు. అంతే కాదు సలాడ్లు, సూప్‌లలో కూడా వాటిని వేసుకొని తినవచ్చు. ఎలా తిన్నా.. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# సినిమా

## చీరకట్టులో రష్మిక మందన్నా

### రంజితమే స్టెప్పులు..



ఛలో, గీతగోవిందం సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా పుష్ప ది రైజ్ సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన ఈ భామకు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వారిసు సినిమాలో వచ్చే రంజితమే పాటకు ఏ స్థాయిలో రెస్పాన్ వచ్చిందో తెలిసిందే. ఈ ముద్దుగుమ్మ మరోసారి రంజితమే పాటకు స్టెప్పులేసి ఔరా అనిపించింది. కేరళలో జరిగిన ఓ ఈవెంట్‌లో చీరకట్టులో క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తుంటే చూసేందుకు రెండు కండ్లు చాలవా అన్నట్టుగా ఉన్నాయి విజువల్స్. రష్మికమందన్నా మలయాళంలో ఒక్క సినిమా కూడా చేయలేదు. అయినప్పటికీ భాషతో సంబంధం లేకుండా ఎంతగానో ప్రేమించే అభిమానులున్నారని తాజా విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. రష్మిక ప్రస్తుతం అల్లు అర్జున్–సుకుమార్ కాంబినేషన్‌లో పుష్పకు కొనసాగింపుగా వస్తున్న పుష్ప..ది రూల్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ చిత్రంలో నటిస్తోంది. మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబినేషన్‌లో రాబోతున్న సికిందర్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ధనుష్, శేఖర్ కమ్ముల కుబేర కూడాచేస్తోంది.

## నయనతార హీరోయిన్ కాకపోతే ఏం చేసేవారో తెలుసా.. ?

నయనతార ఈ పేరు దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సుప్రసిద్ధ కథానాయికగా అందరికి సుపరిచితమే. తెలుగు,కన్నడ,తమిళ భాషల్లో బిజీగా సినిమాలు చేసే ఈ అందాలభామ దక్షిణాదిలో అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికగా పేరు తెచ్చుకుంది. ఈ క్రేజీ భామ తను హీరోయిన్ అవ్వకపోయి ఉంటే చార్టర్డ్ అకౌంటెంట్ అయ్యేదాన్ని అని ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ఈ కేరళ కుట్టి ఇటీవల ఓ మీడియాతో మాట్లాడుతూ "..మా సొంతూరు కేరళలోని తిరువల్లా. అమ్మ ఓమనా.. నాన్న కుడియాట్టు. నాన్న ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగం చేసేవారు.నా చిన్నతనం అంతా గుజరాత్ లోని జామ్ నగర్‌లో గడిచింది. నాన్న రిటైర్ అయ్యాక మా సొంతూరు వెళ్ళిపోయాము. అక్కడే నేను ఇంగ్లీష్ లిటరేచర్ లో బి.ఏ చదువుకున్నాను. చార్టర్డ్ అకౌంటెంట్ కావాలనుకునే దాన్ని .అయితే సినిమాల్లో అడుగుపెట్టడం అనుకోకుండా జరిగిపోయింది. మా పెద్ద నాన్నకు ఒక ప్రకటన సంస్థ ఉండేది. ఆయన తరుచూ నా ఫోటోలు తీసి యాడ్స్ ఏజెన్సీలకు ఇచ్చేవారు. అలా నా ఫోటో చూసిన మలయాళి దర్శకులు ఒకరు %–%సత్యన్ అంతిక్కండ్ సినిమాలో చేయమని ఆఫర్ ఇచ్చారు. మా ఇంట్లో ఈ విషయం గురించి చెబితే నీకు ఇంట్రెస్ట్ ఉంటే చేయమని నాకే వదిలేశారు. అయిదే కొద్ది రోజులు ఆలోచించి ఆ సినిమా చేయడానికి ఓకే చెప్పేశాను. ఆ విధంగా మనసినక్కరే(2003)తో నా సినిమా కెరీర్ ప్రారంభమైంది. అప్పటికి నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. ఆ తరువాత మలయాళి అగ్ర కథానాయకుడైన మోహన్ లాల్ తో రెండు సినిమాల్లో నటించాను.–అయ్యా అనే సినిమాతో తమిళ సినీ పరిశ్రమలో అడుగుపెట్టాను. ఆ సినిమాలో శరత్ కుమార్ హీరోగా నటించారు. తమిళంలో రెండో సినిమానే –చంద్రముఖి–. ఆ సినిమా నా కెరీర్‌లోనే మర్చిపోలేనిది. ఎందుకంటే నా కెరీర్ మలుపు తిరిగింది



## ఎన్టీఆర్‌కు ఒక్క సెకను.. నాకు 10 రోజులు

బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ వరుస సినిమాలతో బిజీగా మారారు జాన్వీకపూర్. 'దేవర'తో తెలుగు తెరకు పరిచయం కానున్న ఈ బ్యూటీ తాజాగా టాలీవుడ్, ఎన్టీఆర్‌లపై ప్రశంసలు కురిపించారు.తన తాజా చిత్రం 'ఉలర్ఝ్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'దేవర' షూటింగ్ అనుభవాలను పంచుకున్నారు. 'తెలుగువారి పనితీరు నాకు చాలా ఇష్టం. వారు కళను, సినిమాను గౌరవిస్తారు. హుందాగా ప్రవర్తిస్తారు. కథపై నమ్మకంతో పనిచేస్తారు. ప్రస్తుతం 'దేవర'లో చేస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్‌కే కళ వస్తుంది. అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మా ఇద్దరిపై పాటను చిత్రీకరించారు. ఆయన డ్యాన్స్ వేసే వేగాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఎన్టీఆర్ ఒక్క సెకనులో దేన్నైనా నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చుకోవడానికి నాకు 10 రోజులు పడుతుంది. ఆయనతో తర్వాత పాట షూటింగ్ కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. దర్శకుడు కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఆయన కెప్టెన్. ఏ విషయమైనా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం సులభం' అని అన్నారు. 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని నా తల్లిదండ్రులు నేర్పారు. వాళ్లతో పాటు నా అభిమానులంతా గర్వపడేలా ఉంటాను. ప్రస్తుతం సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నాను. రిలేషన్ గురించి వెల్లడించే సమయం లేదు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. ఇప్పుడే కోలుకుంటున్నా' అని జాన్వీ చెప్పారు. ఆమె నటించిన రీసెంట్ మూవీ 'ఉలర్ఝ్' విడుదలకు సిద్ధమైంది.





## ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పినందుకు బాధపడ్డా

తెలుగు సినీ ప్రియులకు సుపరిచితురాలైన నటి టబు. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తోన్న ఆమె తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు.తన సినీ కెరీర్ ఎలా మొదలైందో చెప్పారు. అలాగే, ఇన్నేళ్ల కెరీర్‌లో ఓ ప్రాజెక్ట్ విషయంలో తాను విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఆ ప్రాజెక్ట్ ఎందుకు అంగీకరించానా అనే భావన కలిగిందన్నారు."నటి షబానా అజ్మీ మాకు బంధువు. ఓసారి నేను ఆమె ఇంటికి వెళ్లినప్పుడు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు శేఖర్‌కపూర్ నన్ను చూశారు. నాతో 'దుష్మణి' సినిమా చేయాలనుకుంటున్నట్లు ఇంట్లో వాళ్లతో చెప్పారు. అప్పుడు నేను పదోతరగతి చదువుతున్నా. చదువుపై ఆసక్తి ఉండటంతో సినిమాల్లోకి రానని చెప్పా. ఆయన చాలాసార్లు అడగడంతో చివరకు అంగీకరించా. పదోతరగతి పరీక్షలు రాసి.. సినిమాకు సంతకం చేశా. ఏమైందో ఏమో తెలియదు. ఆదిలోనే అది ఆగిపోయింది. ఆ తర్వాత అదే చిత్రాన్ని సన్నీదేవోల్, మనీషా కొయిరాలాతో డైరెక్టర్ బంటీ తెరకెక్కించారు. కొంతకాలం తర్వాత శేఖర్ మళ్లీ నన్ను కలిశారు. 'ప్రేమ్'లో నటించమని అడిగారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని చెప్పా. కాకపోతే ఆయన బలవంతం చేయడంతో అంగీకరించా. సినిమాకు సంతకం చేశా. షూటింగ్ మొదలయ్యాక ఆయన సినిమా నుంచి వైదొలగారు. దాంతో దాదాపు ఐదేళ్లపాటు ఆ ప్రాజెక్ట్ చిత్రీకరించారు. ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పినందుకు ఎంతో బాధపడ్డా" అని టబు తెలిపారు. 'మాసుమ్', 'మిస్టర్ ఇండియా', 'ఎలిజిబెత్' వంటి చిత్రాలను శేఖర్ తెరకెక్కించారు. ఇక, టబు సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు. ఇటీవల 'క్రూ'తో అలరించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net